ప్రజాశక్తి

మంగళవారం 19 నవంబర్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

డిఎస్‌సి మరింత జాప్యం!

అయోమయంలో అభ్యర్థులు - వయోపరిమితి పెంచాలంటున్న ఆశావహులు

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నిర్వహించాల్సిన డిఎస్‌సి పరీక్ష మరింత ఆలస్యం కానుండటంతో అభ్యర్థుల్లో నిరాశ మొదలైంది. నవంబర్ 6న నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నాటికి పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని తాజాగా ప్రకటించిన విషయం విదితమే. దీంతో ఇప్పటి దాకా కోచింగ్ కేంద్రాలకు వెళ్లి పరీక్షకు సిద్ధమైన అభ్యర్థులు అయోమయంలో పడ్డారు.

విద్యాకేంద్రమైన గుంటూరులో డిఎస్‌సి ఆశావహులు వేలాది మంది పరీక్ష కోసం సిద్ధమవుతున్నారు. ఆరేళ్ల తర్వాత నోటిఫికేషన్ విడుదల కావటంతో అభ్యర్థులందరూ తమ ప్రయత్నాలు ప్రారంభించారు. 2018లో వచ్చిన నోటిఫికేషన్ తర్వాత ఇంత వరకూ నోటిఫికేషన్ విడుదల కాలేదు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 16,347 పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించింది. వాటిలో గుంటూరు జిల్లాలో దాదాపు 1100 పోస్టులు ఉంటాయని అంచనా. అయితే ఏయే సబ్జెక్టుకు ఎన్ని పోస్టులు ఉంటాయనేది వెల్లడించలేదు. నూతన ప్రభుత్వం తన మొదటి మూడు నెలల్లోనే డిఎస్‌సి భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తుందని అందరూ ఆశించినా టెట్ నిర్వహణతో డిఎస్‌సి నోటిఫికేషన్ ఆలస్యమైంది. ఇటీవల టెట్ ఫలితాలు విడుదల అవటంతో అర్హత సాధించిన వారంతా నవంబర్‌లో డిఎస్‌సి నోటిఫికేషన్ వస్తుందని ఎంతో ఆశగా ఉన్నారు. కానీ ప్రభుత్వం మరోసారి వాయిదా వేయటంతో అభ్యర్థులకు బ్రేకులు పడ్డాయి.

సుదీర్ఘ విరామం తర్వాత ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టటంతో అనేక మంది ఆశావహులు తాము చేస్తున్న ఉద్యోగాలు మానేసి పరీక్షకు సిద్ధమవుతున్నారు. గుంటూరు నగరంతోపాటు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని శిక్షణా కేంద్రాలకు వెళ్లి ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. అనేక మంది పోస్టులు ఎక్కువగా ఉంటాయని, వయో పరిమితి దాటే వారు ఇదే చివరి అవకాశం అని వారు చేస్తున్న ఉద్యోగాలు మానేసి పరీక్షకు సిద్ధమవుతున్నారు. అటువంటి వారు అయోమయంలో పడ్డారు. నోటిఫికేషన్ దాదాపు 8 నెలలు వాయిదా పడింది. దీంతో తిరిగి ఉద్యోగాల్లోకి వెళ్లాలా లేక, శిక్షణ కొనసాగించాలా అని ఆలోచనలో పడ్డారు. ఎక్కువ మంది చిన్నా చితకా ఉద్యోగాలు చేసుకుంటున్న వారే ఉన్నారు. ఇప్పుడు వాటిని కూడా వదిలేసి పరీక్షకు సిద్ధమయ్యారు. కొంత మంది అప్పులు చేసి కోచింగ్ కేంద్రాల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తీరా పరీక్ష వాయిదా పడటంతో ఏమీ పాలుపోవట్లేదంటున్నారు. సుదీర్ఘ కాలం శిక్షణ కొనసాగించటానికి ఆర్థిక పరిస్థితులు సహకరించని వారు ఆందోళన చెందుతున్నారు.

న్యాయపరమైన సమస్యలు రాకుండా

2లో

గుంటూరు ధర్నాలో మాట్లాడుతున్న నేతాజి

అప్పుడు హామీలు.. ఇప్పుడు వేధింపులు..

- ఆశాలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి
- గుంటూరు, పల్నాడు కలెక్టరేట్‌ల ఎదుట భారీ ధర్నాలు

ప్రజాశక్తి-గుంటూరు,పల్నాడు జిల్లా

నరసరావుపేటలో ధర్నా

ఆశా వర్కర్ల సమస్యలపై ఫిబ్రవరిలో ఆందోళన సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ జీఓలు విడుదల చేయాలని కోరుతూ ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు, పల్నాడు కలెక్టరేట్‌ల ఎదుట సోమవారం ధర్నాలు చేశారు. ఈ ధర్నాలకు ఆశా కార్యకర్తలు భారీగా తరలివచ్చి నిరసన తెలిపారు. ధర్నా అనంతరం గుంటూరు గ్రీవెన్స్‌లో అధికారులకు, నరసరావుపేటలో పల్నాడు జిల్లా డిఎంహెచ్‌ఒ డాక్టర్ బి.రవికి వినతిపత్రాలు అందజేశారు. ధర్నాల్లో యూనియన్ గుంటూరు జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ స్కీమ్ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్న ఒకలా మాట్లాడుతున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్కీమ్ వర్కర్ల ఆందోళనల్లో పాల్గొన్న ప్రస్తుత అధికార పార్టీ నాయకులు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు విస్మరించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదు నెలలు దాటినా ఆశాలకు ఇచ్చిన

2లో

పత్తిని కొనాలని రైతుల రాస్తారోకో 4లో

రాజీనామా చేయాలని 6లో

అంగన్వాడీ కార్యకర్తపై దాడి

కాసుల కోసం పరిశీలకుల డిమాండ్

దూరవిద్య పరీక్షల్లో అబ్జర్వర్లపై ఆరోపణలు - పలువురి తొలగింపు?

ప్రజాశక్తి - గుంటూరు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్యా కేంద్రం పరిధిలో మూడో విడత పరీక్షల్లో అబ్జర్వర్ల అక్రమాలతో పరీక్షలు పక్కదారి పట్టాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఓ పరీక్షా కేంద్రంలో చీరాలకు చెందిన ఒక అబ్జర్వర్, తిరుపతికి చెందిన మరో అబ్జర్వర్ 1700 మంది విద్యార్థులుంటే విద్యార్థికి రూ.వెయ్యి చొప్పున లక్షల్లో డిమాండ్ చేయగా రూ.ఎనిమిది లక్షలకు ఒప్పందం కుదరచుకున్నట్లు సమాచారం. మూడవ విడత పరీక్షల్లో తిరిగి వారు అబ్జర్వర్లుగా రాకపోవడంతో వివాదం బయటికి పొక్కింది. దీంతో పరీక్ష కేంద్రం నిర్వాహకులు వారిని నిలదీసి వర్సిటీకి తెలిపినట్లు సమాచారం. రాయలసీమలోని మరో పరీక్షా కేంద్రంలో వర్సిటీకి చెందిన ఒక అతిథి అధ్యాపకుడు మరో అనుబంధ కళాశాల అధ్యాపకుడు రూ.5 లక్షలు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులు అందాయి. దీంతో వారిని తొలగించి వారి స్థానంలో వర్సిటీకి చెందిన మరో ఇద్దరు అతిథి అధ్యాపకులను మంగళవారం నుంచి విధుల్లో నియమించినట్లు

2లో

సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి

సిహెచ్.హరిబాబు స్మారక భవన్ ప్రారంభోత్సవంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి-గుంటూరు

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. స్థానిక 41 డివిజన్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో నిర్మించిన సిహెచ్.హరిబాబు స్మారక భవన్‌ను బాబురావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో హరిబాబు చిత్రపటానికి ప్రొఫెసర్ ఎం.వి.ఎస్.కోటేశ్వరావు మెమోరియల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాండవకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక పార్టీ శాఖ కార్యదర్శి జి.లూథర్‌పాల్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో బాబూరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా

2లో

హరిబాబు స్మారక భవన్‌ను ప్రారంభిస్తున్న బాబురావు

వార్డెన్ ఆగ్రహం.. విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ఉదయం అన్నాన్ని సాయంత్రం పెట్టడంపై ప్రశ్నించిన విద్యార్థులపై హాస్టల్ వార్డెన్ రాణమ్మ మండిపడటంతో మనస్థాపానికి గురైన ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన సత్తెనపల్లి పట్టణం వెంకటపతి కాలనీలోని సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల హాస్టల్‌లో చోటుచేసుకుంది. బాధితులు జిజిహెచ్‌లో చికిత్స పొందుతుండగా ఆదివారం రాత్రి జరిగిన ఘటనపై హాస్టల్ విద్యార్థినుల వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం మిగిలిన అన్నాన్ని సాయంత్రం పెట్టడంతో వార్డెన్‌ను విద్యార్థినులు ప్రశ్నించారు. దుర్వాసన వస్తున్నా ఎందుకు పెడుతున్నారని అడిగారు. దీంతో విద్యార్థినులపై వార్డెన్ రాణమ్మ తీవ్రస్థాయిలో విరుచుకు పడడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఇద్దరు విద్యార్థినులు తమ వద్ద ఉన్న డోలో 650 టాబ్లెట్లను అధికంగా వేసుకుని అపస్మాకారస్థితికి చేరుకున్నారు. వెంటనే వార్డెన్ వారిని సత్తెనపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కోసం గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు. జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితులు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడి కోలుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం ఉదయం విద్యార్థినులను పరామర్శించారు. అనంతరం సత్తనపల్లిలోని హాస్టల్‌ను సందర్శించి విద్యార్థినులను అడిగి అక్కడి వసుతులు, జరిగిన

2లో

వాహనదార్లకు ప్రమాదకరంగా పిచ్చి కంప

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని రింగ్ రోడ్డు నుండి పార్క్ సెంటర్ వైపు ఉన్న డివైడర్లపై ముళ్ల కంపను తొలగించాలని ప్రట్టణ ప్రజలు కోరుతున్నారు. డివైడర్ పక్కనుండి రాకపోకలు సాగించే వాహనదారులకు పిచ్చి కంప తగిలితే గాయాలయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఒక్కోసారి కళ్లకూ తగలవచ్చు. డివైడ్లను దాటి కంప రహదారిపైకి వచ్చినా అధికారులు పట్టించుకోకపోవటంపై విమర్శలు వస్తున్నాయి. డివైడర్లపై ఏర్పాటు చేసిన మొక్కలు కూడ పెరిగి రహదారులపైకి వస్తున్నాయి. వీటినీ సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

నాణ్యతా పరీక్షలకు ఎరువుల నమూనాలు

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులోని గ్రోమోర్ సెంటర్‌ను మండల వ్యవసాయాధికారి దేవదాసు సోమవారం తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్స్‌ను పరిశీలించారు. ఎరువుల నిల్వల నుండి 3 నమూనాలను నాణ్యత పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపిస్తామని తెలిపారు.

ర్యాగింగ్ చేస్తే మూడేళ్ల వరకూ జైలు

విద్యార్థులకు అవగాహన సదస్సులో డీఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యాంటీ ర్యాగింగ్, మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాలపై విద్యార్థులకు నరసరావుపేట పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో సోమవారం అవగాహన కల్పించారు. డీఎస్పీ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ నేరమని, ఎవరైనా వాటికి పాల్పడితే 6 నెలల నుండి 3 ఏళ్ల వరకు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని చెప్పారు. సీనియర్, జూనియర్ అని తేడా లేకుండా అందరూ స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. మాదకద్రవ్యాల బారినపడితే జీవితంలో కోలుకోలేరన్నారు. తాత్కాలిక సంతోషం కోసం వాటిని సేవించడం బానిసలు కావొద్దన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఇటీవల విద్యార్థుల వరుస ఆత్మహత్యలు చోటుచేసుకోవడం పట్ల విచారణ వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాలు పర్యవేక్షణ పెంచాలని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి ఎం.నీలావతిదేవి, అదనపు ఎస్.పి జె.సంతోష్, గురజాల, సత్తెనపల్లి డీఎస్పీలు పాల్గొన్నారు.

సబార్డినేటర్ వినోద్ బాబుకు సన్మానం

ప్రజాశక్తి- వెల్దుర్తి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సబార్డినేటర్‌గా విధులు నిర్వహించిన వినోద్‌బాబు బదిలీపై మాచర్లకు వెళ్లడంతో మండల సిబ్బంది సోమవారం సన్మానించారు. ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ ప్రసాద్‌రావు, పంచాయతీరాజ్ ఏఈ పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ బాబు నాయక్ మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. వినోద్‌బాబు 15 ఏళ్లపాటు ఇక్కడ పని చేశారని, ప్రజలకు పలు సేవలు అందించారని చెప్పారు. కార్యక్రమంలో వెలుగు ఇన్‌ఛార్జి ఎపిఎం అంజి నాయక్, విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ పూర్ణచంద్రరావు, పంచాయతీ కార్యదర్శులు మాచర్లయ్య, చంద్రయ్య, ప్రసాదు, వీరాంజనేయులు, నరేందర్‌రెడ్డి, ఈవోపీఆర్డీ మకట్లాల్ నాయక్, బాపూజీ పాల్గొన్నారు.

తుపాకీ కంటే పుస్తకం బలమైనది

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శ్రీనాథ సాహితీ పరిషత్, ఆంధ్ర చైతన్య గ్రూపు ఆధ్వర్యంలో నరసరావుపేట ప్రకాష్ నగర్‌లోని శ్రీ తిలక్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మరో గ్రంథాల ఉద్యమంపై హెచ్‌ఎం నరసింహారావు అధ్యక్షతన సభ జరిపారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ స్వర్ణ చినరామిరెడ్డి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ రాష్ట్రంలో అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణంను గ్రంథాలయ త్రయం అంటారని చెపాపరు. అఖిల భారత స్థాయిలో ఎస్.ఆర్.రంగనాథన్ గ్రంథాలయ ఉద్యమానికి విశేషమైన కృషి చేశారని తెలిపారు. 'పుస్తకం తుపాకీ కంటే బలమైనది :లెనిన్, 'ప్రపంచాన్ని చూడాలంటే గ్రంథాలయానికి వెళ్లాలి : అబ్రహం లింకన్' 'తనకు కోటి రూపాయలు ఇస్తే గొప్ప గ్రంథాలయాన్ని నిర్మిస్తా : మహాత్మా గాంధీ' 'ఈ ప్రపంచంలో పుస్తకాన్ని మించిన బలమైన ఆయుధం ఏదీ లేదు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్' తదితర వ్యాఖ్యానాలను గుర్తు చేశారు. పలువురి రచనలను ప్రస్తావించి ప్రతి విద్యార్థి కనీసం వారానికి ఒక పుస్తకమైనా చదవాలన్నారు. షేక్.బాజీ, సునీత, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల : స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా పట్టణంలోని పలు పాఠశాలల నుండి 52 మంది హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఐ.వి.శ్రీనివాసరావు, ఎంపిపి పాఠశాల హెచ్‌ఎం జి.కిరీట్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు ఎంబి.శ్రీనివాసరావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోలిశెట్టి పుల్లారావు, కె.రమేష్ హాజరై మాట్లాడారు. మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారి కె.ఫణి భూషణ్ తెలిపారు.

ప్రజాశక్తి-ఈపూరు : విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లతో జీవితాలు ఛిన్నాభిన్నం అవుతాయని ఎస్ఐ ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పుస్తక జ్ఞానం మంచి భవిష్యత్తును అందిస్తుందని అన్నారు. ఎ.ముప్పాళ్ల శాఖ గ్రంథాలయంలో పీడీ వై.చిరంజీవి హాజరై గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఇన్‌ఛార్జి గ్రంథాలయ అధికారులు జి.శ్రీనివాసరావు, ఎస్.నాగలక్ష్మి, ఉపాధ్యాయులు వాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు : స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ కాంపిటీషన్, క్విజ్ కాంపిటీషన్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. క్విజ్ మాష్టారుగా హిందీ పండితే ఉపాధ్యాయులు షేక్ మహబూబ్ సుభాని వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా బండారు మైసూరుబాబు మాట్లాడారు. విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అదిస్తామని గ్రంథాలయాధికారి వీరాంజమ్మ తెలిపారు.

'కృష్ణవేణి' విద్యార్థులకు టిసిఎస్‌లో ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన ఐదుగురు బికాం విద్యార్థులు బహుళ జాతి కంపెనీ టిసిఎస్‌లో ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. గతనెల 11 వ తేదిన టిసిఎస్ కంపెనీ ప్రతినిధులు తమ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారన్నారు. ఆన్లైన్ ఎగ్జామ్ నిర్వహించగా ఈనెల 8న ఫైనల్ రౌండ్ విజయవాడ పి.బి.సిద్ధార్థ కళాశాలలో టెక్నికల్, హెచ్.ఆర్ రౌండ్స్ నిర్వహించి ఐదుగుర్ని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. తమ కళాశాలలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించిన అంశాలపై శిక్షణిస్తున్నామన్నారు. ఎంపికైన వారిని కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, టిపిఒ ఎం.బాలకోటేశ్వరరావు, అధ్యాపకులు అభినందించారు.

డిఎస్‌సి మరింత జాప్యం!

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించి నోటిఫికేషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతుంది. ఇప్పటికే ఎస్‌సి వర్గీకరణ అంశం తెరపైకి వచ్చింది. గతంలో ప్రతి నోటిఫికేషన్‌పైనా కోర్టు కేసులు వస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో వచ్చే ఏడాది జూన్ నాటికైనా సమస్యలన్నీ పరిష్కారమై సకాలంలో నోటిఫికేషన్ విడుదల అవుతుందో? లేదో? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పరీక్షకు వయోపరిమితి పెద్ద సమస్యగా మారింది. ప్రతి సంవత్సరం నోటిఫికేషన్లు విడుదల కాకపోవంతో అభ్యర్థులు నిర్ధేశిత వయోపరిమితి దాటి అనర్హులవుతున్నారు. ఎంత కష్టపడి చదివినా వయోపరిమితి కారణంగా పరీక్షకు అర్హత కోల్పోతున్నారు. ఆరేళ్లపాటు నోటిఫికేషన్ లేనందున కొందరు అభ్యర్థులు వయోపరిమితి పెంచి న్యాయం చేయాలని కోరుతున్నారు. సమస్యలను వేగంగా పరిష్కరించి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతున్నారు.

హాస్టల్ విద్యార్థినుతో మాట్లాడుతున్న ఐద్వా నాయకులు

వార్డెన్ ఆగ్రహం.. విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఘటనపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే విద్యార్థినుల ఆత్మహత్యాయత్నంపై హాస్టల్ వార్డెన్ రాణమ్మను వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ రాత్రి వేళల్లో తాము బయటికి వెళ్లాలని కోరగా అనుమతించలేదని, అందుకు తనపై కోపంతో ఇలా చేశారని చెప్పారు.

ఇదిలా ఉండగా హాస్టల్‌ను అధికారులు, ఐద్వా నాయకులు సందర్శించారు. హాస్టల్లో వసతులు సరిగా లేవని, తాగటానికి కూడా వాడుకునే బోరు నీరే గతైందని విద్యార్థినులు వాపోయారు. 260 మందికి రెండే మరుగుదొడ్లు ఉన్నాయని, వాటికి డోర్లు లేవని, వాటిల్లోని ట్యాపులు లీకవుతున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. రూములకు కిటికీలు అద్దాలు పగిలిపోయి అధ్వానంగా ఉన్నాయన్నారు. హాస్టల్‌ను సందర్శించిన వారిలో మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ, మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఒ శ్రీలత, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎం.జ్యోతి, గద్దె ఉమశ్రీ, ఉపాధ్యక్షులు డి విమల, సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజ్ కుమార్, తెలుగు మహిళ నాయకులు జె.రాజేశ్వరి, పట్టణ పోలీసులు సందర్శించారు.

సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని విమర్శించారు. నిత్యావసరాల ధరలు కట్టడి చేయలేని ప్రభుత్వాలు, సరసమైన ధరకే మద్యాన్ని అందిస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు అందరికీ అందట్లేదని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడిగం చేయటానికే ఉన్నాయన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ మాట్లాడుతూ అడవి తక్కెళ్లపాడు ప్రాంతంలో 17 ఏళ్లుగా ఇళ్లు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు పట్టాలివ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎవరైనా చనిపోయిన కూడా ఖననం చేయడానికి స్థలం ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. తాగునీటి కష్టాలు తీర్చలేకపోతున్నారని విమర్శించారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజా సమస్యలపై పనిచేసే విధంగా సిహెచ్.హరిబాబు స్మారక భవన్ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారుల కళారూపాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజీ, జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఎ చిష్టి, ఎల్.అరుణ, నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు, కె.శ్రీనివాసరావు, బి.సత్యనారాయణ నాయకులు పాల్గొన్నారు.

కాసుల కోసం పరిశీలకుల డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. కొందరు అతిథి అధ్యాపకుల ధన దాహంతో దూరవిద్య పరీక్షలు పక్కదారి పట్టాయి.

వర్సిటీ కేంద్రంలో విద్యార్థికి రూ.వెయ్యి చొప్పున కొన్ని కేంద్రాల్లో లక్షల్లో డిమాండ్ చేసినట్లు పరీక్షా కేంద్రం నిర్వాహకులు వర్సిటీ అధికారుల వద్ద వాపోతున్నట్లు సమాచారం. కొందరు రీజినల్ కో-ఆర్డినేటర్లు కళాశాలకు రూ.30 వేల రూపాయలు చొప్పున తనకి బందాలు ఒక్కొక్క వ్యక్తి కళాశాలకు రూ.10 వేలు చొప్పున అనేకచోట్ల వసూలు చేసినట్లు వర్సిటీ ఫిర్యాదులు అందినా అధికారులు మిన్నకున్నట్లు విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. దూరవిద్యలో పరీక్షల్లో అక్రమాలు వెలువెత్తుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. పశ్చిమగోదావరి జిల్లాలోని ఓ పరీక్షా కేంద్రం వద్ద అక్రమాలు జరుగుతున్నాయని విద్యార్థి సంఘాలు సోమవారం ఆందోళన నిర్వహించాయి. ఒకే అతిథి అధ్యాపకుణ్ణి మూడు విడతల్లోనూ విధులను కేటాయించి వర్శిటీ అధికారులే అక్రమాలకు ఊతమిచ్చారని వర్సిటీలోని శాశ్వత ఉద్యోగులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇదే తరహాలో అక్రమాలు కొనసాగితే వర్సిటీని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు. తాజాగా వర్సిటీ దూరవిద్య కేంద్రం పరిధిలో నూతన కోర్సులుకు అనుమతి లభిస్తున్న తరుణంలో ఇటువంటి సంఘటనలు వర్సిటీ ప్రతిష్టకు భంగం కలుగుతుందని, ఇకనైనా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అప్పుడు హామీలు.. ఇప్పుడు వేధింపులు..

(మొదటి పేజీ తరువాయి)

హామీలు అమలుకు పూనుకోకపోవటం దారుణం అన్నారు. ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. యూనియన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు టి.ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మీ మాట్లాడుతూ రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాల నుండి 62 ఏళ్లకు పెంపు, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ రూ.60వేలు, చనిపోయిన ఆశాలకు మట్టిఖర్చులు రూ.20వేలు, ప్రమాదబీమా సదుపాయం, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవులు తదితర హామీలకు సంబంధించిన ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలన్నారు. రాజకీయ వేధింపులు పెరిగాయని, ప్రశాంతంగా ఉద్యోగాలు చేయలేకపోతున్నామని ఆవేదన వెలిబుచ్చారు. గత ఐదేళ్లుగా వేతనాలు పెంచలేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదు నెలలు దాటినా ఇంత వరకూ మా సమస్యలు పట్టించుకోకపోవట వల్లనే ఆవేదనతో రోడ్లపై రావాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం స్పందించి, సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ధర్నాల్లో యూనియన్ గుంటూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.ధనలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ వాణి, కోశాధికారి కె.జ్యోతి, నాయకులు జయప్రద, లక్ష్మీ తిరుపతమ్మ, నరసరావుపేటలో ఎం.రత్నకుమారి, సిలార్ మసూద్ పాల్గొన్నారు.

నరసరావుపేటలో డిఎంహెచ్ఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

విద్యార్థి మృతిపై అధికారుల విచారణ

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

ప్రజాశక్తి -తాడికొండ

తొమ్మిదో తరగతి విద్యార్థి షేక్ సమీర్ మృతి మిస్టరీగా మారింది. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ సంఘటనతో సోమవారం డిప్యూటీ డిఇఒ పి వెంకటేశ్వరరావు విచారణ చేపట్టారు. సేకరించిన వివరాల ప్రకారం తాడికొండ మండలం పొన్నెకల్లు జిల్లా పరిషత్ హైస్కూల్లో 9వ తరగతి చదువేవాడు. సమీర్ చిన్నతనంలోనే తల్లిదండ్రులు మృతి చెందడంతో మండలంలోని పొన్నెకల్లు గ్రామంలోని నాయనమ్మ ఇంటి వద్ద ఉంటూ చదువుతున్నాడు. అక్టోబరు 24వ తేదీన పాఠశాలకు సమీర్ సెలవు పెట్టి ఇంటి వద్ద ఉన్నాడు. అదే రోజు మధ్యాహ్నం పాఠశాలలో విద్యార్థులకు డ్రిల్ పిరియడ్ నిర్వహించగా కొంత మంది విద్యార్థులు డ్రిల్ పిరియడ్‌కి వెళ్లకుండా గ్రామ శివారు బావిలో ఈత కొట్టడానికి వెళ్తూ సమీర్‌ను తమ వెంట తీసుకువెళ్లారు. ఈత కొట్టే క్రమంలో ప్రమాదవశాత్తు బావిలోని బురదలో ఇరుక్కుపోయాడు. ఎంతసేపటికి పైకి రాక పోవటంతో విద్యార్థులు భయంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు. సమీర్ బావిలో పడిపోయాడు అనే విషయాన్ని గ్రామస్తులు, బంధువుల దృష్టికి రావటంతో బావిలో వెతక సాగారు కాని బాలుడు అచూకి లభ్యం కాకపోవటంతో బావిలో నీటిని ఇంజన్లతో బయటకు తొడి మతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోలీసులు, గ్రామస్థులు మృతదేహాన్ని పోస్టమార్టంకు తీసుకువెళ్లమని చెప్పినప్పటికి బంధువులు ఒప్పుకోకపోవటంతో మృత దేహాన్ని బాలుడు స్వగ్రామం అమరావతి మండలం కర్ల పూడికి తరలిం చారు. అయితే కుటుంబసభ్యులు బాలుడి మృతదేహం మీద రక్తగాయాలు ఉండటంతో కర్లపూడి గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన పాఠశాలలోని ఉపాధ్యాయులతో మాట్లాడారు. బాలుడి నానమ్మ మస్తాన్బీతో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయించారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖధికారి ఆదేశాల మేరకు బాలుడు మృతిపై విచారణ చేయటానికి జిల్లా ఉప విద్యాధికారి వెంకటేశ్వరావు సోమవారం పొన్నెకల్లు జిల్లా పరిషత్ పాఠశాలకు చేరుకొని హైస్కూల్లో హెచ్‌ఎం ఎండి.జరీనా,పిఈటి, విద్య కమిటీ చైర్మన్,తోటి విద్యార్థులు, గ్రామస్తులను విచారించి వారి వద్ద నుండి వ్రాతపూర్వకంగా తీసుకున్నారు.బాలుడు మృతిపై సమగ్ర విచారణ చేపట్టి డీఈవోకు నివేదికలు అందజేస్తానని తెలిపారు. బాలుడు మృతిపై తాడికొండ సీఐ వాసును వివరణ కొరగా సమీర్ మృతి చెందిన రోజు పోస్టుమార్టంకు తీసుకువెళ్లామని చెప్పినప్పటికి బంధువులు ఒప్పుకోలేదని తెలిపారు. ఫిర్యాదు కూడా ఇవ్వలేదన్నారు. ఉన్నధికారులు ఆదేశాల మేరకు బంధువుల వద్ద నుంచి స్టేట్మెంట్ రికార్డు చేసి ఫిర్యాదు తీసుకోవాలని ఆదేశించగా వారి వద్దకు వెళ్లి బాలుడు మృతిపై ఫిర్యాదు ఇవ్వాలని కోరగా ఫిర్యాదు ఇవ్వలేదని తెలిపారు. ప్రమాదవశాత్తు బావిలో పడ్డాడ లేక తోటి విద్యార్థుల దాడిలో మృతి చెందాడా అన్నది ప్రశ్నార్థంగా మారింది. బాలుని మృతి పై దృష్టి సారించి వాస్తవాలను వెలికితీయాలని గ్రామస్థులు పోలీసులను కోరుతున్నారు.

సంఘటన జరిగినప్పటి షేక్ సమీర్ ఫొటో

26న చలో గుంటూరు

ప్రజాశక్తి-తాడేపల్లి

సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ చలో గుంటూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు కోరారు. ఆదివారం తాడేపల్లి మేకమరారెడ్డి భవన్లో రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. గతంలో జరిగిన పోరాటాలు సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం అమలుపటం లేదని దుయ్యబట్టారు. రైతుల గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారని చెప్పారు. రైతుల పంట పొలాల మీద మోటార్లకుమీటర్ల బిగించే కార్యక్రమం మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, మూడు లేబర్ కోడ్లుతీసుకొచ్చి కార్మిక హక్కులను హరించి వేస్తుందని మండిపడ్డారు. రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇవ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళనకు చలో గుంటూరు కార్యక్రమానికి ఈనెల 26వ తేదీ రైతులు, కార్మికులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు న్యూ, రైతు సంఘం నాయకులు కంచర్ల కాశయ్య, కెఆదినారాయణ, కొరపాటి స్టీవెన్, బూరుగు వెంకటేశ్వర్లు, కరుణాకర్ రావు, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎం శ్రీనివాసరెడ్డి, కే బాబురావు, దర్శనపు విజయ్. బి అంకయ్య, యెహెూషువ, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

కనీస మద్దతు ధర లేక రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొలక శివసాంబిరెడ్డి సోమవారం సబ్ కలెక్టర్ వి.సంజన సింహకు వినతిపత్రం అందజేశారు. సాంబిరెడ్డి మాట్లాడుతూ గతఏడాది ఎకరా వరిపంటకు 40 బస్తాలు దిగుబడి రాగ ఈ సంవత్సరం 30 బస్తాలకు పడిపోయిందని అన్నారు. 75 కిలోల ధాన్యం ఖరీదు రూ. 1800 గతంలో ఉంటే, ప్రస్తుతం రూ. 1400-1470 కి పడిపోవడం పట్ల రైతులు, కౌలు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. మరోవైపు 26 కిలోల బియ్యం ధర రూ.1600-1700 మధ్యలో ఉందన్నారు. కేంద్రం ప్రకటించినట్లు క్వింటాలు ధాన్యం ధర రూ.2320, 75 కిలోల బస్తా రూ.1740 కొనుగోలు చేయక పోవడం కారణంగా రైతులు ఎకరానికి రూ. 8 వేలు నష్టపోతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోతలు ప్రారంభ దశలోనే విభిన్న పరిస్థితులు నెలకుంటే హార్వెస్టింగ్ ముమ్మరమైతే ధరలు క్షీణిస్తాయేమోనని రైతులు భయాందోళనలు చెందుతున్నారు. రాష్ట్ర పౌర సరఫరాలు, ఎఫ్ సి ఐ, రైతు సేవ కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందేలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు

రైలుకింద పడి యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తెనాలి రైల్వే స్టేషన్‌లో సోమవారం గుర్తు తెలియని మృతదేహం కలకలం రేపింది. 5వ నంబర్ రైల్వే ప్లాట్ ఫామ్ వైపు పట్టాలపై గుర్తు తెలియని యువకుడు మృతహదేహం పడిఉన్నట్లు స్టేషన్ అధికారులు గుర్తించి జిఆర్పీ పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. శరీరం నుంచి తల వేరుగాపడినట్లు ఎస్సై జి వెంకటాద్రి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం సుమారు 2 గంటలు ప్రాంతంలో ఈ ఘటన జరిగివుంటుందని చెప్పారు. మృతుడు కావాలని ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని, వయస్సు సుమారు 30 నుంచి 32 ఏళ్ల మధ్య ఉంటుందన్నారు. ఘటన జరిగిన సమయంలో జన్మభూమి ఎక్స్‌ప్రెస్ మాత్రమే వెళ్లిందని తెలిపారు.మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని, కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-ఈపూరు : ఈపూరు స్టేషన్ పరిధిలోని రొంపిచర్ల మండల కేంద్రంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేసి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని సోమవారం అరెస్టు చేసినట్లు ఈపూరు సీఐ డి వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామానికి చెందిన జి సుబ్బారెడ్డి వద్ద రాయల్ లాన్సర్ విస్కీ 20 మద్యం సీసాలు, పి కృష్ణారెడ్డి వద్ద సుమో క్లాసిక్ విస్కీ 22 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు పై కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అక్రమంగా మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే అక్రమ మద్యం విక్రేతలు ముగ్గురిని రొంపిచర్ల తహసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశామన్నారు. దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సీఐ రేఖ, ఎస్సై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోడలిపై అత్తామామ, భర్త దాడి

ప్రజాశక్తి-తాడేపల్లి : కట్టుకున్న భార్యపై భర్తతో పాటు అత్తమామలు కూడా దాడి చేసిన సంఘటన సోమవారం తాడేపల్లి పట్టణంలోని సీతా నగరంలో జరిగింది. దీనికిసంబంధించి తాడేపల్లి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. ఉండవల్లి 15వ వార్డు ఇన్చార్జిగా ఉన్న మౌనికపై సోమవారం ఉదయం భర్త అత్తమామలు దాడి చేశారు. సీతానగరం లో శ్రీమద్ వీరాంజనేయ కోదండ రామాలయం దగ్గర పూజ సామాగ్రి అమ్ముకుంటున్న మౌనికపై సమీపంలోనే ఆలయం తరుపున పాట పాడుకున్న తన మామ గుణతో పాటు తన భర్త మరియు అత్త కూడా షాప్ నిర్వహించటానికి వీలు లేదని తనపై దాడి చేశారని మౌనిక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పెనుగులాటలో తన మెడలో ఉన్న బంగారు చైను, షాప్‌లో ఉన్న రూ. 30 వేల విలువచేసే పూజ సామాగ్రి చిందర వందర చేశారని కన్నీటి పర్యంత ఏమైంది. చేతికి అయిన రక్త గాయాలు మీడియాకు చూపించింది. తన శరీరంపై అనేకచోట్ల కనిపించకుండా చేతులతో దాడి చేసి కొట్టారని ఫిర్యాదులో పేర్కొంది. తాడేపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

NOTICE
IN THE COURT OF THE ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: NARASARAOPET
I.P.No.52/2023

Between:
Peruboina Punnamma .... Petitioner
And
Dasam Vara Lakshmi & Others
.... Respondents

To,
R-8: Marri Naga Raju,S/o.Sesha Giri, R/o Aminabad(Vil),Phirangipuram(Md),Guntur Dist

పై నెంబరు ఐ.పి.పిటీషనులో 8 వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది. 03-12-2024కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

సి.నరేంద్ర బాబు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం : 326/2020
ఇన్
ఓ.ఎస్:నెం : 157/2020

విజయ బ్యాంక్ పొదిలి నౌ మెర్జెడ్ ఇన్ బ్యాంక్ ఆఫ్ బరోడా రిప్రెజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ పొదిలి ... పిటిషనర్
వర్సెస్
గుర్రం లీలా వెంకట మహాలక్ష్మి మరియు ఒకరు
.... రెస్పాండెంట్స్

టు,
ఆర్1). గుర్రం లీలా వెంకట మహాలక్ష్మి, భర్త లేట్ అక్కయ్య చౌదరి.
ఆర్2). గుర్రం లక్ష్మీ తులసి, తండ్రి లేట్ అక్కయ్య చౌదరి, మైనరు, రిప్రజెండెడ్ బై హర్ గార్డియన్ మదర్ గుర్రం లీలా వెంకట మహాలక్ష్మి ఇద్దరూ, పెన్నెకల్లు గ్రామం, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా.

నోటీస్ అండర్ ఆర్డర్ 32 రూల్ 3 ఆఫ్ సిపిసి

పై నెంబరు పిటిషనర్ పై నెంబర్ దావాలోని 2వ ప్రతివాదికి 1వ ప్రతివాది తల్లి మరియు గార్డియన్ అయినందున రెండవ ప్రతివాదికి ఒకటవ ప్రతివాదిని గార్డియంగా నియమించమని కోరి పిటీషన్ను దాఖలు చేయగా నీకు నోటీసు జారీ నిమిత్తం తేది:02-12-2024 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 ని.లకు మీరు గానీ, మీ తరపు లాయరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడుననితెలుసుకొనవలెను.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ:02-12-2024

పొదిలి **ఇట్లు**
తేది:18-11-2024 **పురాణం సుబ్రహ్మణ్యం,**
తాడికొండ రామ్మోహన్‌రావు,
వాది తరపు అడ్వకేట్స్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9885636729.

SUIT SUMMONS
IN THE COURT OF THE IV ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
O.S. No. 105 / 2023

Between:
Madamsetty Upendranadh ...Plaintiff
And
M/s.Hella Homes Pvt.Ltd., Guntur,Rep.by it's M.D.Sangepu Sai Srikanth & Another.
...Defendents

To,
D-1:M/s. Hella Homes Private Limited, Guntur, Rep. by its M.D.,Sangepu Sai Srikanth, S/o. Venkateswara Rao and having its office at Flat No.102, Sai Enclave, 4/3, Vidya Nagar, Guntur(City& Dt).
D-2: Sangepu Sai Srikanth, S/o.Venkateswara Rao, M.D. of M/s.Hella Homes Pvt.Ltd. and R/o. C/o.V.Srinivasa Rao, Srihari Enclave, Flat No. 102, Besides Venugopala Swamy Temple, NGO's Colony, Guntur (City&Dt).

పైనెంబరు దావాలో ప్రతివాదులకి సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాది **ది.13 -12-2024**న **ఉ॥గం॥10-30ని॥**లకు పైకోర్టువారి ఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.

మట్టుపల్లి వెంకట సుబ్బారావు
వాది తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్: 9849512277

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. No. 385/2024 in
H.M.O.P. No. 200/2023

Between
రాచకొండ @ సుతారు లక్ష్మి ప్రసన్న
... పిటీషనరు / ప్రతివాది
అండ్
సుతారు హరీష్‌బాబు ... ప్రతివాది/ పిటీషనరు

టు,
ప్రతివాది : సుతారు హరీష్‌బాబు, తండ్రి : మల్లేశ్వరరావు, 30 సం॥లు, హిందూ, ప్రైవేట్ ఉద్యోగి, డోర్ నెం. 22-11/1, పాత మార్కెట్ బజారు, వినుకొండ టౌన్, మండలం, పల్నాడుజిల్లా.

పై పిటీషనరు పై కేసులో ఆలస్యంగా ఎక్స్‌పార్టీ విడాకుల రద్దుకు పిటీషన్ వేసినందున అందు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీరు ఏదో ఒక కారణం చేత తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయుట ఏమనగా పై పిటీషనులో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉంటే మీరు స్వయంగా గానీ, అడ్వకేటు ద్వారా గానీ ది. 6-12-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు హాజరై తెలుపవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేది : 6-12-2024

ఇట్లు
ఎ.వి.వి.బ్రహ్మానందం,
ఎన్.ప్రసన్నకుమార్,
నరసరావుపేట. **అడ్వకేట్స్,**
ది.19-11-2024 **నరసరావుపేట.**
సెల్ : 9985222641

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. No. 386/2024 in
H.M.O.P. No. 200/2023

Between
రాచకొండ @ సుతారు లక్ష్మి ప్రసన్న
... పిటీషనరు / ప్రతివాది
అండ్
సుతారు హరీష్‌బాబు ... ప్రతివాది/ పిటీషనరు

టు,
ప్రతివాది : సుతారు హరీష్‌బాబు, తండ్రి : మల్లేశ్వరరావు, 30 సం॥లు, హిందూ, ప్రైవేట్ ఉద్యోగి, డోర్ నెం. 22-11/1, పాత మార్కెట్ బజారు, వినుకొండ టౌన్, మండలం, పల్నాడుజిల్లా.

పై కేసులో పిటీషనరు ఎక్స్‌పార్టీ విడాకుల రద్దుకు పిటీషన్ వేసి అందులో మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీరు ఏదో ఒక కారణం చేత తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయుట ఏమనగా పై కేసులో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉంటే మీరు స్వయంగా గానీ, అడ్వకేటు ద్వారా గానీ ది. 6-12-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు హాజరై తెలుపవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేది : 6-12-2024

ఇట్లు
ఎ.వి.వి.బ్రహ్మానందం,
ఎన్.ప్రసన్నకుమార్,
నరసరావుపేట. **అడ్వకేట్స్,**
ది.19-11-2024 **నరసరావుపేట.**
సెల్ : 9985222641

SUIT SUMMONS
IN THE COURT OF THE IV ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
O.S. No. 106 / 2023

Between:
Madamsetty Seetaramanjaneyulu ...Plaintiff
And
M/s.Hella Homes Pvt.Ltd., Guntur,Rep.by it's M.D.Sangepu Sai Srikanth & Another.
...Defendents

To,
D-1:M/s.Hella Homes Private Limited, Guntur, Rep. by its M.D.,Sangepu Sai Srikanth, S/o. Venkateswara Rao and having its office at Flat No.102, Sai Enclave, 4/3, Vidya Nagar, Guntur (City& Dt).
D-2: Sangepu Sai Srikanth, S/o.Venkateswara Rao, M.D. of M/s.Hella Homes Pvt.Ltd. and R/o. C/o.V.Srinivasa Rao, Srihari Enclave, Flat No.102, Besides Venugopala Swamy Temple, NGO's Colony, Guntur (City&Dt).
D-3: Madala Subba Rao, S/o.Venkateswarlu,R/o. Door No.14-99-1, Mutluru Village, Vatticherukuru Mandal, Guntur Dist.

పైనెంబరు దావాలో ప్రతివాదులకి సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాది **ది.13 -12-2024**న **ఉ॥గం॥10-30ని॥**లకు పైకోర్టువారి ఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.

మట్టుపల్లి వెంకట సుబ్బారావు
వాది తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్: 9849512277

సికె రావు భౌతికకాయంపై జాతీయ జెండాను కప్పుతున్న సూర్యలంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ సిబ్బంది

మాజీ సైనికుని అంత్యక్రియలు పూర్తి

ప్రజాశక్తి - అచ్చంపేట

మండల కేంద్రమైన అచ్చంపేటకు చెందిన మాజీ సైనికుడు చల్లా కోటేశ్వరరావు (సికె రావు) అంత్యక్రియలకు బాపట్ల జిల్లా సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుండి ఆరుగురు సైనికులు వచ్చి లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. సార్జెంట్ పవన్ నేతృత్వంలో సికె రావు ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛంతో అంజలి ఘటించిన అనంతరం జాతీయ జెండాను కప్పారు. అనంతరం జెండాను సికె రావు కుమార్తె మౌనకు అందజేశారు. అంత్యక్రియల్లో చిత్తూరు జిల్లా పుత్తూరులోని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి చల్ల జానకితోపాటు వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

ధర్నాలో మాట్లాడుతున్న హనుమంతరావు

నిత్యావసర ధరలపై సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - అచ్చంపేట

నిత్యావసర ధరలు తగ్గించాలని, ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. నాయకులు టి.హనుమంతరావు, ఆర్.వెంకటేశ్వర్లు, కెకె రెడ్డి, షేక్ హసన్, ఎస్.వీరారెడ్డి సాంబయ్య మాట్లాడారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం ఇచ్చారు.

వారంతా ఆటుపోట్లు ఎదుర్కొన్నవారే

ప్రజాశక్తి - యద్దపాడు

నేడు ఉన్నత స్థాయిలో ఉన్నవారంతా విద్యార్థి దశలో ఆటుపోట్లు ఎదుర్కొన్న వారేనని మనోవైజ్ఞానిక నిపుణులు, కారుచోల జెడ్‌పి పాఠశాల హెచ్ఎం టి.సుగంధరావు అన్నారు. మండలంలోని లింగారావుపాలెం జెడ్‌పి పాఠశాలలో విద్యార్థులకు సోమవారం మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించే వరకూ పట్టుదలగా కృషి చేయాలని అన్నారు. అందరిలోనూ నిగూఢమైన శక్తి ఉందని, దాన్ని మేల్కొల్పడం అవసరమని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం కెవి రామిరెడ్డి, విద్యాకమిటీ సభ్యులు ఎన్.సీతారామకృష్ణయ్య, టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

పత్తిని కొనాలని రైతుల రాస్తారోకో

ప్రజాశక్తి - నాదెండ్ల

తేమ శాతాన్ని కారణంగా చూపి పత్తి కొనుగోలును నిరాకరించడంపై రైతులు ఆందోళనకు పూనుకున్నారు. మండలంలోని గణపవరంలో హైవే పక్కన సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఇటీవల ప్రారంభించారు. సోమవారం పలువురు రైతులు పంటను తీసుకురాగా తేమశాతం అధికంగా ఉందని, ఎండబెట్టుకుని తేవాలని అధికారులు చెప్పారు. దీనిపై కొద్దిసేపు తర్జనభర్జనల అనంతరం రైతులు రహదారిపై ఆందోళనకు దిగారు. తాము పంటను తీసుకొచ్చిన వాహనాలను హైవేకు అడ్డుగా పెట్టి రాస్తారోకో చేశారు. వాహనాలు భారీగా నిలిచిపోవడంతో సమాచారం అందుకున్న

చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బరాయుడు అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి ధర్నా విరమింపజేశారు. అనంతరం రైతులు తమ పంటను వెనక్కు తీసుకెళ్లారు.

విడాకులిప్పిస్తే చదువుకుంటా..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుండి 60 ఫిర్యాదులు స్వీకరించారు.

అక్కా అక్కా అంటూనే లైంగిక వేధింపులు

అక్కా అక్కా అంటూ సన్నిహితంగా మెలిగే నరసరావుపేట పట్టణం చికటిపాలేనికి చెందిన ఆటో డ్రైవర్ చిన్నా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని పట్టణానికి చెందిన డ్యాన్సర్ ఫిర్యాదు చేశారు. ఈవెంట్లకు వెళ్లే క్రమంలో తమ బృందాన్ని అతనే ఆటోలో తీసుకెళ్లేవాడని చెప్పారు. ఇటీవల తనకు వివాహం కాగా ఇప్పుడు ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని, భర్తను చంపుతానంటూ బెదిరిస్తున్నాడని వాపోయారు. దీనిపై ఒన్‌టౌన్, రూరల్ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితురాలు తన భర్తతో కలిసి ఫిర్యాదు చేశారు.

9వ తరగతి పిల్లకు 36 ఏళ్ల వ్యక్తితో పెళ్లి

కుటుంబ కలహాలతో తన తల్లిదండ్రులు విడిపోయి వేరే వివాహాలు చేసుకున్నారని, తనను సంరక్షిస్తామని చెప్పిన మేనమమలు బిళ్ల వీరాస్వామి, శ్రీనివాసరావు, వీరరాఘవు అనంతరం పెళ్లి చేశారని గురజా మండలం బుదాడకు చెందిన బాలిక ఫిర్యాదు చేశారు. తాను 9వ తరగతి చదువుతుండగా 36 ఏళ్లున్న రెండో పెళ్లి వ్యక్తి అయిన పెదకూరపాడు మండలం లగడపాడుకు చెందిన పెయ్యిల వీరయ్యతో 10 నెలల కిందట బలవంతంగా పెళ్లి చేశారని వాపోయారు. మద్యానికి బానిసైన వీరయ్య నిత్యం తాగుతూ మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని, మేనమామలకు, అత్త మామలకు చెప్పినా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని వాపోయారు. ఉన్నత చదువులు చదవాలని ఉందని, విడాకులు ఇప్పించి రక్షణ కల్పించాలని కోరారు.

ఎంపిడిఒ కారు ఢీకొట్టింది..

ఆటోలో కూరగాయలు తీసుకొని వెళుతుండగా నూజండ్ల ఎంపిడిఒ ఉమాదేవి కారు ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయిందని, ఆటో దెబ్బతిందని రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని నూజెండ్ల మండలం రవ్వారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బాలమహేంద్ర ఫిర్యాదు చేశారు. నూజెండ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయకుండా సెటిల్మెంట్ చేసుకోవాలంటున్నారని, ఎంపిడిఒ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయాడు.

తెలియకుండానే కేసు కొట్టివేత

2022లో రూ.4 లక్షలతో పందిరి చిక్కుడు సాగు చేశానని, పక్క పొలం కలిగిన ఏనుగంటి వెంకట్రావు తన పొలంలో వ్యర్థాలు తగులబెడుతుండగా మంటలు వ్యాపించి తన చిక్కుడు తోట, పందిరికి వేసిన వెదురు కర్రలు, ఇనుప తీగె, డ్రిప్ పైపులు దగ్ధమయ్యాయని రొంపి చర్ల మండలం తుంగపాడు గ్రామానికి చెందిన ఈదర సీతారామయ్య ఫిర్యాదు చేశారు. దీనిపై రొంపిచర్ల పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు పేరిట కాలయాపన చేశారని, ఇటీవల కోర్టు కానిస్టేబుల్‌ను కేసు గురించి ఆరా తీయగా ఎప్పుడో కేసు కొట్టేశారని చెప్పారని, తనకు న్యాయం చేయాలని కోరారు.

ఆడ్వాన్స్‌గా ఇచ్చిన డబ్బులు ఇప్పించండి

సిఆర్‌డిఎ పరిధిలోని నవులూరు కార్తికేయ వెంచర్‌లో 4 సెంట్ల స్థలం కొనుగోలు చేసేందుకు అడ్వాన్స్‌గా రూ.6 లక్షలు చెల్లించానని, ఒప్పందాల్లో అభ్యంతరాల నేపథ్యంలో స్థలం కొనుగోలుకు సంబంధించి చెల్లించిన రూ.6 లక్షలు వెనక్కు ఇవ్వాలని అడిగితే మధ్యవర్తిగా బాపట్ల జిల్లా మార్టూరు మండలానికి చెందిన చిలకలూరిపేట బట్టర్‌ఫ్లై వెంచర్ సిఇఒ మాధురి చెప్పాలంటూ కార్తికేయ వెంచర్ యాజమాన్యం చెబుతున్నారని నరసరావుపేట పట్టణానికి చెందిన మంచాల వెంకట తిరుపతిరావు ఫిర్యాదు చేశారు. తన డబ్బులు తనకు ఇప్పించాలని కోరారు.

డబ్బులు వసూలు చేసి ఉడాయించాడు

100 ఏళ్ళ చరిత్ర కలిగిన జామియా మసీదు పున:నిర్మాణంక కోసం గత ప్రభుత్వ హయాంలో మసీదు స్థలంపై కన్నేసిన కొందరు వక్ఫ్ బోర్డుకు 2021లో షేక్ ఖజావలి పున:నిర్మాణానికి రూ.3.10 కోట్లు అవుతుందని

అంచనా వేశారని, తానే చందాలు వసూలు చేసి నిర్మాణం చేస్తానని, చందాలు వసూలు కాకుంటే సొంత నిధులతో పనులు పూర్తి చేస్తానని వక్ఫ్ బోర్డుకు, కమిటీకి లిఖిత పూర్వక హామీ ఇచ్చి కమిటీ సభ్యులతో కలిసి రూ.2.50 కోట్లు వసూలు చేశారని కొందరు ఫిర్యాదు చేశారు. జామియా మసీదుకు చెందిన పార్కింగ్ స్థలంలో దుకాణాల నిర్మాణానికి రూ.56 లక్షలు వసూలు చేసి షాపులు నిర్మాణం చేయకుండా ఉడాయించారని కమిటీ సభ్యులు షేక్ రహంతుల్లా, షేక్ ఖాసీం పీరా, ఖరిముల్లా, సలీం, సయ్యద్ భాష, సుభాని, బాజి ఫిర్యాదులో పేర్కొన్నారు. దుర్వినియోగం అయిన నిధులు సమీకరించి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయించాలని కోరారు.

గ్రీవెన్స్ అర్జీదార్లకు కలెక్టర్ ఫోన్..!

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీల్లో రీ ఓపెన్ అర్జీదారులతో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఫోన్‌లో మాట్లాడారు. వారి సమస్యలకు పరిష్కారం చూపుతామని చెప్పారు. గతంలో సమాధానాలిచ్చిన అధికారులు ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారా? క్షేత్రస్థాయి పరిశీలన చేశారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. దీనిపై పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్షించారు. జిల్లాలో మొత్తం 35 రీ ఓపెన్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించారు. వీటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నిర్లక్ష్యం వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమీక్షలో జెసి సూరజ్ ధనుంజయ్ గనోరే, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మండల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే ప్రతిఫిర్యాదూ పరిష్కారం కావాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి 48 అర్జీలను కలెక్టర్, ఇతర అధికారులు స్వీకరించారు.

సెంట్రల్ బ్యాంక్ ఖాతాదార్లకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటునిస్తున్న ప్రీమియం కస్టమర్లను అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేసినట్లు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా గుంటూరు డివిజన్ రీజనల్ హెడ్ ఇ.వెంకటేశ్వరరావు చెప్పారు. మండల కేంద్రమైన ముప్పాళ్ల సెంట్రల్ బ్యాంకు బ్రాంచిలో సోమవారం కస్టమర్‌లతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంకు స్థాపించి 113 ఏళ్లయిందని చెప్పారు. ముప్పాళ్లలోని బ్యాంకు బ్రాంచి వార్షిక టర్నోవర్ రూ.72 కోట్లకు చేరిందన్నారు. బ్యాంకు అభివృద్ధికి కస్టమర్ల తోడ్పాటు ప్రధానమని అన్నారు. తమ బ్యాంకు ద్వారా అతి తక్కువ వడ్డీకే రుణాలిస్తున్నామని, సీనియర్ సిటిజన్స్‌కు, సూపర్ సీనియర్ సిటిజన్స్‌కు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ చెల్లిస్తున్నామని తెలిపారు. గృహ రుణాలు, స్వయం సహాయక సంఘాలకు తక్కువ వడ్డీకే ఇస్తున్నట్లు చెప్పారు. యువ పారిశ్రామిక వేత్తలకు రుణాలిస్తున్నామన్నారు. ఈ

సదుపాయాలను ఖాతదార్లు వినియోగించుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ రవికుమార్, ఎఎఫ్ఒ వెంకట గణేష్, అసిస్టెంట్ మేనేజర్ టి.కొండలరావు, క్యాషియర్ పఠాన్ జాన్‌సైదా, క్లర్క్ ఈశ్వరరావు, ఎపిఎం బాలస్వామి, హరి, సయ్యద్ అన్వర్, పోలిశెట్టి రామరావు పాల్గొన్నారు.

నగర అభివృద్ధిని వేగవంతం చేయాలి

సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో కుంటుపడిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ కోరారు. సోమవారం బ్రాడీపేటలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం 41వ డివిజన్‌లోని, సుందరయ్య నగర్‌లో నిర్వహించిన సిపియం నగర మహాసభ తీర్మానాలను, నూతన కమిటీని ప్రకటించారు. శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి స్థానంలో కొత్తది ఏర్పాటుకు కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్ చొరవ చేయడం అభినందనీయమని అయితే సంవత్సరాలుగా నత్తనడక నడుస్తున్న నందివెలుగు రైల్వే బ్రిడ్జి పనుల్లాగా కాకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గత రెండు ప్రభుత్వాల హయంలో నగరంలో తాగునీటి కాలుష్యానికి ప్రజలు వేలాది మంది గురయ్యారని, అనేక మంది చనిపోయారని అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. గోరంట్ల కొండపై మంచినీటి స్టోరేజ్ ట్యాంకును త్వరితగతిన పూర్తిచేసి, శివారు ప్రాంత ప్రజల దాహార్తి తీర్చాలన్నారు. నగర జనాభా విస్తరణకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచలేదని, కావున సరిపడా కార్మికుల్ని నియమించాలన్నారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్- 3, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం పేరుతో వీధి విక్రేతలను ఖాళీ చేయిస్తున్నారని, ఊరికి దూరంగా కాకుండా నగరంలోనే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా స్థలాలు కేటాయించాలని కోరారు. పేదలు నివాసం ఉంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాన్నారు. నగరంలో మద్యం, మత్తుపదార్థాల వినియోగం పెరిగి, అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని, కావున వాటిని నివారించాలన్నారు. రాబోయే కాలంలో నగర అభివృద్ధికి సిపియం ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని చెప్పారు.

మాట్లాడుతున్న నగర కార్యదర్శి నళినీకాంత్

నూతన కమిటీ ఎన్నిక

మహాసభలో 13మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా తిరిగి కె.నళినికాంత్ ఎన్నికయ్యారు. కార్యదర్శివర్గ సభ్యులుగా బి.ముత్యాలరావు, కె.శ్రీనివాస్, బి.సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా షేక్.ఖాసింషహీద్, లూథర్‌పాల్, షేక్.ఖాసింవలి, జి.రమణ, ఎ.కళ్యాణి, షేక్ సలీం, జి.వెంకట్రావు, టి.శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

శిక్షణకు హాజరైన అధ్యాపకులు

మలినేనిలో ఉపాధ్యాయులకు నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో 6 రోజుల, ఉపాధ్యాయుల నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది ఎఐసిటిఇ-ఎటిఎ1 ఎడ్యుస్కిల్స్, మైక్రోచిప్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు వివిధ ప్రముఖ విద్యాసంస్థల నుండి వచ్చిన అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడంలో ఉపాధ్యాయాల పాత్ర కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు.కార్యక్రమ కన్వీనర్ ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ డి .విజయసారథి మాట్లాడుతూ ఈ నైపుణ్య శిక్షణా శిబిరం ద్వారా ఎంబెడెడ్ సిస్టమ్, స్మార్ట్ టెక్నాలజీ పరిశ్రమలు ఆశిస్తున్న నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకి చేరవేయడం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డీన్ ప్రొఫెసర్ జంపని కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి

కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీ మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, అంగన్వాడి హెల్పర్ల ప్రమోషన్‌లను చేపట్టాలని, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అందరికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరుతూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏవిఎన్ కుమారి మాట్లాడుతూ సమ్మె సందర్భంగా అంగన్వాడీల న్యాయమైన డిమాండ్స్‌ను మేము అధికారంలోకి వస్తే పరిష్కరిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలన్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు దాటినా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏమాత్రం చొరవ చూపకపోవడం సరికాదన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. గత 42 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలకు సంబంధించిన జీవోలు ఇవ్వటానికి ప్రభుత్వం తాత్సారం చేస్తుందన్నారు. జిల్లా స్థాయి అధికారులు హెల్పర్ల ప్రమోషన్ ఫైల్ ఎందుకు క్లియర్ చేయట్లేదు అని ప్రశ్నించారు. ఫలితంగా పని భారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, గ్రేడ్ టు సూపర్వైజర్ పోస్టులకు మినీ వర్కర్లకు కూడా అవకాశం ఇవ్వాలని, మట్టి ఖర్చులకు తక్షణమే సహాయం అందించాలని, పెరుగుతున్న ధరల కారణంగా వేతనాలు పెంచాలని, పని భారాన్ని తగ్గించాలని కోరారు. పెండింగ్ బిల్లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నగర అధ్యక్షులు వెంకాయమ్మ, నాయకులు ప్రసన్న, రాజకుమారి, తులసి, నాగ సుందరి సిఐటియు నాయకులు ఎస్.కె హుస్సేన్ వలి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీలు

శిక్షణలో పాల్గొన్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

చలపతిలో ముగిసిన యాప్ డెవలప్‌మెంట్ శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో యాప్ డెవలప్‌మెంట్‌పై నిర్వహించిన ఆరు రోజుల శిక్షణ సోమవారం ముగిసింది. ఈ శిక్షణా శిబిరంలో అటైన్ స్మార్ట్ ఫౌండర్ సిఇఒ డిజి స్టీవెన్, ఇండస్ట్రియల్ ట్రైనర్ యం.చైతన్య శిక్షణ ప్రాధాన్యత వివరించారు. కాలేజి సెక్రటరీ వై.సుజిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి విద్యార్థి యాప్‌ను రూపొందించటం, వెబ్‌పేజిలో పెట్టటం నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్, కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్ విభాగాధిపతులు జె.భార్గవ్, కె.అరుణకుమారి పాల్గొన్నారు.

ఎసిసి కార్మికుల ఆందోళనకు సంపూర్ణ మద్దతు

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల న్యాయ మైన పోరా టా నికి సిపిఎం సంపూర్ణ మద్దతిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు వెల్లడించారు. సోమ వారం రాత్రి తాడేపల్లి పట్టణ కమిటీ సమావేశం దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కార్మికులు గత 20 రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొండి వైఖరి విడనాడాలని కోరారు. కార్మికులకు, యాజమాన్యానికి చర్చలు ఏర్పాటు చేసి మంత్రి నారా లోకేష్ సమస్య పరిష్క రించాలని కోరారు. తమ అధి కారంలోకొస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 18 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేయటం న్యాయం కాదని విమర్శించారు. మంగళగిరి నియోజకవర్గంలో 20వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. ఉచిత ఇసుక విధానం నేటికీ అందుబాటులోకి రాలేదని అసంతప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ కార్మికులు ఇప్పటికీ పనులు లేక హార్థిక పరిస్థితులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ లోప భూయుష్టంగా ఉందని విమర్శించారు. బెల్ట్ షాపులు పెరిగి వీధి వీధికి మద్యం సరఫరా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విఆర్‌ఎల అక్రమ అరెస్టులకు ఖండన

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వీఆర్‌ఏలను ఎక్కడికి అక్కడ ప్రభుత్వం అరెస్టు చేయడం పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు ఖండించారు. కనీసం ముందస్తు నోటీసులు కూడా అందజేయకుండా పోలీసులు అరెస్టులకు పూనుకోవటం సరైనది కాదని విమర్శించారు. వీఆర్‌ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ లను అమలు జరపవలసిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని చెప్పారు. కార్మికులు, ఉద్యోగులుతమ తమ సమస్యలు పరిష్కారం కోసం ఆందోళన చేయటం రాజ్యాంగం కల్పించిన అక్కుని గుర్తు చేశారు. వీఆర్‌ఏ ల పైప్రభుత్వం నిర్బంధం ఆపాలని కోరారు.

మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించాలి

తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్‌ఎస్) కార్యక్రమంలో ప్రజల నుండి తొమ్మిది అర్జీలు స్వీకరించినట్లు తెనాలి సబ్ కలెక్టర్ వి సంజన సింహా తెలిపారు. రెవెన్యూ సమస్యలపై ఐదు, పంచాయతీ పరిధిలో రెండు, హౌసింగ్ ఒకటి, నరేగా సమస్యలపై ఒక పిర్యాదు స్వీకరించినట్లు తెలిపారు. వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయెద్దని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ అదేశాలమేరకు ఇకపై గ్రామస్థాయి సమస్యలపై దగ్గర్లో ఉన్న పంచాయితీ కార్యాలయాల్లో అర్జీలు స్వీకరించేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసామన్నారు. ఎమ్మార్వో, ఎంపిడిఒ కార్యాలయాల్లో నిర్వహించబోయే పిజిఆర్ ఎస్‌లో సంబంధిత అధికారులు ఖచ్చితంగా పాల్గొనాలన్నారు. దీనిపై సచివాలయ సిబ్బందికి రూల్ బుక్ విధానాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అర్జీలు స్వీకరణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. నాణ్యమైన సేవలతో పాటు ప్రజలను సంతృప్తి పరచేలా పిజిఆర్‌ఎస్ నిర్వహిస్తామన్నారు. బుర్రిపాలెంలో ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు ప్రభుత్వం తరపున ఉద్యోగావకాసాలు కల్పించమని సబ్ కలెక్టర్ సంజన సింహకు డాక్టర్ శారదా వినతి సమర్పించారు.

వృత్తిదారులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఎపి వృత్తిదారుల రాష్ట్ర కమిటీ కన్వీనర్ ఎం.భాస్కరయ్య

ప్రజాశక్తి మంగళగిరి

ఎన్నికలకు ముందు టిడిపి కూటమి నాయకులు వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వృత్తిదారుల రాష్ట్ర కమిటీ కన్వీనర్ ఎం భాస్కరయ్య అన్నారు. సోమవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని వృత్తిదారుల సంఘ కార్యాలయంలో జిల్లా వృత్తిదారుల ముఖ్య కార్యకర్తల సమావేశం డి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భాస్కరయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు వృత్తిదారులకు 200 యూనిట్లకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి ఆరు నెలలైనా ఇంతవరకు జీవో ఇవ్వలేదని అన్నారు. కుల కార్పొరేషన్‌లు ప్రభుత్వం నియమించినప్పటికీ వాటికి నిధులు, విధి విధానాలు ఎంతవరకు నిర్ణయించలేదని అన్నారు. వృత్తిదారుల పట్ల ఈ ప్రభుత్వానికి శ్రద్ధ ఉన్నదో లేదో అర్థం కావడం లేదని అన్నారు. అదే విధంగా ఆదరణ పథకంలో ఆధునిక పరికరాలను అందజేస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. రక్షణ కొరకు చట్టం చేస్తామని వాగ్దానం చేసి మంత్రుల కమిటీతోనే పరిమితమయ్యారని విమర్శించారు. అన్ని రంగాల్లో ఉన్న వృత్తిదారులతో చర్చలు జరిపి విధివిధానాలు రూపకల్పన చేసి వృత్తిదారులకు రక్షణ చట్టం కల్పించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు అన్ని స్కీములు అమలు చేస్తామని చెప్పి ప్రస్తుతం నేతన్న నేస్తం పథకం గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. అర్హులైన చేనేత కార్మికులందరికీ నేతన్న నేస్తం పథకం అమలు చేసి ఆదుకోవాలని కోరారు. చేనేత కార్మికులకు రూ. 2000 కోట్లు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. చేనేత పై జిఎస్టి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వృత్తిదారుల సంఘం నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, బి సుబ్బారావు, ఎం వెంకట నరసయ్య, ఉండవల్లి పార్థసారథి, వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈ మని అప్పారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం భాస్కరయ్య

పోలీస్ స్టేషన్ వద్ద విఆర్ఎల నిరసన

ప్రజాశక్తి - పెదకూరపాడు

అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఎ) సోమవారం నిరసన తెలిపారు. ఆదివారం రాత్రి విఆర్ఎల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై విఆర్ఎలు నిరసన చేపట్టారు. సమస్యల పరిష్కారం కోసం సీసీఎల్ఏ కార్యాలయం వద్ద జరిగే సామూహిక రాయబారం కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు.

ఉయ్యందనలో అంగన్వాడీ కేంద్రాలకు భవనాల కోసం సిపిఎం వినతి

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని ఉయ్యందన బీసీ, ఓసీ-2 అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని ఎంపిడిఒకు సిపిఎం నాయకులు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు, మండల కార్యదర్శి టి.హనుమంతరావు మాట్లాడుతూ 11 ఏళ్ల క్రితం బీసీ కమ్యూనిటీ స్థలంలోని 40 సెంట్లులో 7 సెంట్లను ఐసిడిఎస్‌కు కేటాయించినా భవన నిర్మాణం చేపట్టలేదన్నారు. ఓసీ కాలనీకి సంబంధించి కూడా నివాస ప్రాంతాలకు అనుకూలమైన స్థలాన్ని కేటాయించాలన్నారు. ఎంపిడిఒ స్పందిస్తూ భవన నిర్మాణాలకు త్వరలో అనుమతులు మంజూరవుతాయని, అప్పుడు నిర్మిస్తామని చెప్పారు. ఓసీ కేంద్రం నిర్మాణంపై ఉన్నతాధికారులతో మాట్లాడతామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.వెంకటేశ్వర్లు, యేసయ్య, ఎస్‌కె.ముస్తఫా పాల్గొన్నారు.

రేషన్ సరుకులు అప్పగించలేదని టిడిపి ఫిర్యాదు

ప్రజాశక్తి - నూజెండ్ల

డీలర్లతో కుమ్మక్కయిన సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ (సిఎస్‌డిటి) విద్యాసాగర్ 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మింగేశారని తహశీల్దార్‌కు టిడిపి నాయకులు సోమవారం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో కొనసాగిన చౌక డిపో డీలర్ల వద్ద నిల్వ ఉన్న 300 క్వింటాళ్ల బియ్యం, రేషన్ సరుకులను ప్రస్తుతం కొనసాగుతున్న డీలర్లకు అప్పగించకుండా కాచేశారని అన్నారు. ఆయనపై అవినీతి ఆరోపణలున్నాయని చెప్పారు. ముప్పరాజువారిపాలెం, వి.అప్పాపురం, తలార్లపల్లి, కంభంపాడు, కొత్తచెరుకుంపాలెం, అల్లిబాయిపాలెం, మూర్తింజయపురం గ్రామాల చెందిన గత రేషన్ షాపుల డీలర్ల నుంచి నిల్వ సరుకులను కొత్త డీలర్లకు అప్పగించని కారణంగా ఆన్‌లైన్‌లో స్టాక్ ఉన్నట్లు చూపుతూ రేషన్ సరఫరా నిలిచిందని చెప్పారు. ఫిర్యాదు చేసినవారిలో టిడిపి నాయకులు బి.అంజిరెడ్డి, బుల్లేశ్వర్‌రెడ్డి, ఎల్.సూరిబాబు, కె.తిరుపాల్, ఎన్.శ్రీను ఉన్నారు.

రాజీనామా చేయాలని అంగన్వాడీ కార్యకర్తపై దాడి

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని మన్నెసుల్తాన్‌పాలెంలో అంగన్వాడీ కార్యకర్త బుజ్జిని ఉద్యోగానికి రాజీనామా చేయాలని, లేకుంటే అంతు చూస్తామని సోమవారం దాడి చేసి దుర్భాషలాడిన అధికారి పార్టీకి చెందిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్లంకొండ మండలంలో వివిధ గ్రామాల్లో అంగన్వాడీలతో పాటు మన్నెసుల్తాన్‌పాలెం అంగన్వాడి టీచర్ కూడా రాజీనామా చేయాలని ఒత్తిడి చేయడంతోపాటు అధికారులు సైతం ఆమెపై ఫిర్యాదు చేశారని, దీనిపై ఐసిడిఎస్ అధికారులు వచ్చి లబ్ధిదారులతో విచారణ చేశారని పేర్కొన్నారు. అయితే ఆమె పని విధానంపై లబ్ధిదార్లు సానుకూలంగా చెప్పారని తెలిపారు. దీంతో అధికార పార్టీ కార్యకర్తలు ఆదివారం అంగన్వాడీ కార్యకర్త భర్త చిట్టిబాబుని బెదిరించారని, ఉద్యోగానికి రాజీనామా చేయించకుంటే అంతు చూస్తామన్నారని పేర్కొన్నారు. దీనిపై బెల్లంకొండ ఎస్ఐకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సోమవారం సాయంత్రం అంగన్వాడీ కార్యకర్త ఇంటిపై టిడిపి కార్యకర్తలు వెళ్లి బూతులు తిడుతూ దాచే చేశారని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం నిరంకుశంగా, దుర్మార్గంగా ఉందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు అన్ని మంచి చేస్తామని చెప్పిన వారు ఇప్పుడు చిరుద్యోగులు, స్కీమ్ వర్కర్లపై దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వీటిని నివారించడానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే తీరు కొనసాగితే జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. అంగన్వాడీ కార్యకర్త కుటుంబంపై దాడి చేసిన వారిపై పోలీసులు కేసు పెట్టడంతోపాటు బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.

రాష్ట్రంలో లోకేష్ రాజ్యాంగం : మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశంవ్యాప్తంగా భారత రాజ్యాంగం అమలవుతుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం లోకేష్ రాజ్యాంగం నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. నరసరావుపేట సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలను, నాయకులను శ్రీనివాసరెడ్డితోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాజీ చైర్మన్, ప్రముఖ న్యాయవాది చిట్టా విజయభాస్కర్‌రెడ్డి, నకరికల్లు మండల నాయకులు బి.రాఘవరెడ్డి సోమవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా కార్యకర్తలపై ఒకే అంశంపై వివిధ పోలీస్ స్టేషన్లో అనేక కేసులు పెట్టించి, అరెస్టులు చేస్తూ చిత్రహింసలు పెట్టి జైలుకు పంపుతున్నారని విమర్శించారు. నకరికల్లు కు చెందిన పాలూరి రాజశేఖరరెడ్డి 16 నెలల క్రితం పెట్టిన సోషల్ మీడియా పోస్టుపై నూజివీడులో ఒకకేసు, నకరికల్లులో మరో కేసు పెట్టారని అన్నారు. పెద్దిరెడ్డి సుధారాణిపై శ్రీకాకుళంలో, నరసరావుపేటలో నమోదు చేసి చీరాల తీసుకు వెళ్తున్నారని, ఆమెపై మరో 4 పీటీ వారెంట్లు రెడీగా ఉన్నాయని తెలిపారు. చిరుమామిళ్లలో సింగారెడ్డి కోటిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం దుర్మార్గమన్నారు. జగన్మోహన్‌రెడ్డి, తల్లి, భార్య పైన పోస్టులు పెట్టిన వారిపై తామేమీ కేసులు పెట్టలేదని అన్నారు. మహిళలపై అసభ్యంగా పోస్టులు పెట్టిన వారిపై వాళ్లు ఏ పార్టీకి చెందిన వారైనా కేసులు పెట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలు పట్టించుకోకుండా, కేవలం సోషల్ మీడియా పోస్టులపైనే గురి పెట్టడం సరికాదన్నారు. తమ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు వైసిపి అండగా ఉంటుందన్నారు. విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కేసులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం వర్తించదన్నారు. గతంలో అయ్యన్నపాత్రుడు కూడా అప్పటి ముఖ్యమంత్రి దూషించారని, అయినా తాము కేసులు పెట్టలేదని చెప్పారు. పాలకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడకూడదన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట జెడ్‌పిటిసి పి.చిట్టిబాబు, యన్నం రాధాకృష్ణారెడ్డి, జి.గాబ్రియల్, వెంకటప్పారెడ్డి పాల్గొన్నారు.

బుగ్గవాగు డ్యాం గేట్ల మరమ్మతుకు రూ.60 లక్షలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రెంటచింతల: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగా 57 ఏళ్ల తర్వాత బుగ్గవాగు డ్యాం రెండు క్రస్ట్ గేట్ల మరమ్మతులకు ఎస్‌డిఆర్ఎఫ్ (రాష్ట్ర విపత్తుల నిర్వహణ నిధి) నుంచి రూ.60 లక్షలను సిఎం చంద్రబాబు మంజూరు చేశారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ సమావే శాలకు వెళుతూ ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి రెంటచింతలలో విలేకర్లతో మాట్లాడారు. ఆరు క్రస్ట్ గేట్లకు గాను 2, 4 నంబర్ గేట్ల మర్మతులకు ఈ నిధులు విడుదల చేశామ న్నారు. ఒక్కో గేటు 15 మెట్రిక్ టన్నుల బరువు, 30 అడు గుల పొడవు, 17.3 అడుగుల ఎత్తు ఉంటా యన్నారు 1967లో కాల్వలకు నీరు విడుదల చేసిన తర్వాత ఈ స్థాయిలో నిధులు ఇదే తొలిసారని చెప్పారు.

పాలసీదార్లు, ఏజెంట్లకు నష్టం చేసేలా ఎల్ఐసిలో మార్పులు

ప్రజాశక్తి - వినుకొండ

ఎల్ఐసిలో పాలసీదారులకు, ఏజెంట్లకు వ్యతిరేకంగా వస్తున్న మార్పులపై ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఏఓఐ) దశలవారి పోరాటాలను సాగిస్తుందని ఏఓఐ బ్రాంచ్ అధ్యక్షుడు బొంకూరి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో సోమవారం ఏవో ఏజెంట్లు సమావేశం నిర్వహించగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐఆర్డిఏఐ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసిని నీరుగారుస్తోందన్నారు. పాలసీదారుల బోనస్ తగ్గించడం తోపాటు జీఎస్టీని వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. పాలసీదారులు బీమా తీసుకునే వయస్సును 50 ఏళ్లకు తగ్గించడం, కనీస పాలసీని రూ.లక్ష నుండి రెండు లక్షలకు పెంచడం వల్ల చాలా మంది ప్రజలు సంస్థకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థ ప్రయోజనాలను కాపాడాలని, పాలసీదారులకు లబ్ధి చేకూర్చాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ఈనెల 21న మచిలీపట్నం డివిజన్ కార్యాలయ వద్ద ధర్నా, ఫిబ్రవరి 11న చలో ఢిల్లీ, కోటి సంతకాల సేకరణ, పార్లమెంట్ సభ్యులకు వినతి పత్రాలు అందజేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఏవోఐ సీనియర్ నాయకులు ఎస్.కోటేశ్వరరావు, బ్రాంచ్ కార్యదర్శి ఎ.ఐరామమూర్తి, ట్రెజరర్ నరసింహారావు, జి.సీతారామయ్య, రవయ్య, బ్రహ్మయ్య, రాములురెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - పెదకూరపాడు : కవిబ్రహ్మ ఏటుకూరి వెంకట నరసయ్య కవితలు, రచనలు జన జాగృతికి ఉపయోగపడ్డాయని పెదకూరపాడు అభివృద్ధి వేదిక కన్వీనర్, ప్రజాకవి దర్శి శేషారావు అన్నారు. వెంకట నరసయ్య 75వ వర్ధంతి సందర్భంగా జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు స్థానిక జెడ్‌పి పాఠశాలలో సోమవారం బహుమతులు, నగదు ప్రోత్సాహకాలను తహశీల్దార్ దానియేలు, సర్పంచ్ జి.రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.రాంగోపాల్రావు ప్రదానం చేశారు. మొదటి మూడు స్థానాల్లో జి.మ్యాగ్ని (శ్రీకాకతీయ స్కూల్), కె.హేమంత్ సాయిరెడ్డి (జెడ్‌పి పాఠశాల తాళ్లూరు), ఎం.సాహిర (జెడ్‌పి పాఠశాల గారపాడు) నిలవగా కన్సోలేషన్ బహుమతులు టి.నవ్యశ్రీ (శ్రీ కాకతీయ స్కూల్), టి.ఇందు (సెయింట్ ఆన్స్ స్కూల్), టి.రూపశ్రీ (జెడ్‌పి పాఠశాల గారపాడు), టి.లహరి (విజయ విద్యా విహార్), షేక్ ఆసిఫా (జెడ్‌పి పాఠశాల పెదకూరపాడు) అందుకున్నారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రాధాకృష్ణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గల్లంతైన సత్యనారాయణ మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద కృష్ణానదిలో గల్లంతైన మిర్చి వ్యాపారి నీలా సత్యనారాయణ (62) మృతదేహం సోమవారం లభ్యమైనట్లు ఎస్ఐ సిహెచ్ నాగార్జున తెలిపారు. మండలంలోని తుమ్మకోటకు చెందిన సత్యనారాయణ, పద్మావతి దంపతులు కొంతకాలంగా రెంటచింతలలో నివాసముంటున్నారు. ఈనెల 16న కార్తీక స్నానం నిమిత్తం సత్రశాలలోని కృష్ణానదికి వచ్చినన సందర్భంలో పద్మావతి నీళ్లల్లోకి జారిపోతున్న క్రమంలో రక్షించడానికి సత్యనారాయణ ప్రయత్నించాడు. ఇద్దరూ గల్లంతవగా కొద్దిసేపటికి పద్మావతి మృతదేహం కనిపించగా సత్యనారాయణ కోసం మూడ్రోజులుగా గాలిస్తున్నారు. సోమవారం దొరికిన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్యాభర్తలకు ఒకేసారి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అందజేశామని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వినతి మేరకు ఆదివారం రాత్రి 10 గంటల నుంచి రెండు టర్బైన్‌లు నుంచి విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయడం వల్ల నదిలోకి వెళ్లే 8800 క్యూసెక్కుల నీరు నిలిచింది. దీంతో నదిలో ప్రవాహం వేగం తగ్గి సత్యనారాయణ మృతదేహం కనిపించింది.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గుంటూరు టిజెపిఎస్‌లో బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపియస్ కాలేజి కళాశాల గ్రంధాలయం విభాగం ఆధ్వర్యంలో జాతీయ గ్రంధాలయ వారోత్స వాలను పురస్కరించుకొని గుంటూరు నగరంలో ఉన్న పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.అనితాదేవి మాట్లాడుతూ అధునాతన సాంకేతికత అభివద్ధి చెందుతునప్పటికి విద్యార్థికి పుస్తక పఠనం చాలా ముఖ్యమని, గ్రంధాలయాలను వినియోగించుకుంటూ పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. పోటీలలో మొదటి స్థానం సాధించిన వై.రాణి (ప్రజ్ఞ కాన్వెంట్), ద్వితీయ స్థానం సిద్దిక్ సయ్యద్ (భాష్యం)లకు ప్రిన్సిపాల్ చేతులమీదుగా రూ.2000, రూ.1000లు నగదు బహుమతి అందజేశారు. విజేతలకు కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి.బ్రహ్మం అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భానుమురళి, డిగ్రీ, పి. జి. గ్రంధాలయ శాఖాదిపతులు బి.సాయికళ, కె.పద్మజ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : గ్రంధాలయవారోత్సవాలలో భాగంగా 5వ రోజు సోమవారం గ్రంధాల యం తాడేపల్లి నందు జూనియర్స్ విభాగంలో పద్యాల పోటీలు మరియు సీనియర్స్ భాగంలో 'ప్రస్తుత యుద్ధ పరిస్థితులు 3 వ ప్రపంచ యుద్ధానికి దారి తీస్తాయా"అనే విషయం మీద వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో దాదాపు 52 మంది విద్యా ర్థులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణీతలుగా కె సాయి వైష్ణవి, టీ ధనలక్ష్మి, టి యామిని టీ స్వర్ణలత వ్యవహరించారు.

తుళ్లూరు : తుళ్లూరులో గ్రంధాలయ వారోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తుళ్లూరు శాఖా గ్రంధాలయం ఆధ్వర్యంలో జరిగిన వారోత్సవాలలో స్థానిక మేరీ మాత స్టేట్, సీబీఎస్‌ఈ స్కూల్,కె వి ఆర్ జడ్పీ హై స్కూల్ లో విద్యార్థినీ, విద్యార్థులకు డాన్స్ పోటీలు జరిగాయి. ఉపాధ్యాయులు అనన కుమారి, ముని,భవాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణీతగా డి ఎస్ కె శర్మ వ్యవహరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎన్ ఆరోగ్యం, రికార్డ్ అసిస్టెంట్ పి కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడికొండ : తాడికొండ శాఖ గ్రంథాలయము లో విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రాలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఎస్ వి వి హైస్కూల్, ఎంపియుపి నార్త్ స్కూల్, శ్రీ సత్య సాయి స్కూల్ విద్యార్థులు 60 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పద్మజ కుమారి, కపాకర్, గ్రంథాలయ అధికారి జి శ్రీనివాసరావు,నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్‌గా శ్రీదేవి బాధ్యతలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి బైపాస్ రోడ్డులోని మాదిగ సహకార సంస్థ లిమిటెడ్ కార్యాలయంలో మాది కార్పొరేషన్ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉండవల్లి సెంటర్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీదేవి మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం దళిత సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. తన పదవిని బాధ్యతగా నెరవేరుస్తానని తెలిపారు. నా ఎస్సీ, ఎస్టి అంటూ దళితులను జగన్ మోసం చేశారని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో దళితులను చంపి డోర్ డెలివరీ చేశారని ధ్వజమెత్తారు. తనపై నమ్మకంతో చైర్మన్ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్ ను ప్రారంభించిన ఎండి

ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చిల్లపల్లి శ్రీనివాసరావు

ఎమ్మెల్సీ ఎన్నికపై రాజకీయ పార్టీలతో తహశీల్దార్ సమీక్ష

ప్రజాశక్తి - పెదనందిపాడు

కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నిక నిమిత్తం పెదనందిపాడు మండలం కు సంబంధించి వివిధ పార్టీల నాయకులతో సోమవారం తహశీల్దార్ పి శంకర్ బాబు సమావేశం నిర్వహించారు. మండలంలో ఎమ్మెల్సీ ఓట్లకు 1634 అప్లికేషన్లు వచ్చాయని, అందులో 1452 అప్లికేషన్లు సక్రమంగా ఉన్నాయని తెలిపారు. పోలింగ్ స్టేషన్ పెదనందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన బిల్డింగ్‌లో ఏర్పాటుకు అందరూ అంగీకరించారని తెలిపారు. ఏర్పాటు చేయుటకు అందరూ అంగీకరించారని తెలిపారు. 23 న ఓటరు లిస్ట్ ప్రచురిస్తామని, డిసెంబర్ 9వరకు అభ్యంతరాలపై పరిశీలన, 30న ఫైనల్ లిస్ట్ ప్రకటిస్తామని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షేక్ కరిముల్లా, సిపిఎం నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, టిడిపి నాయకులు రావి శివరామకృష్ణయ్య, చాగంటి హర్ష, పోపూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వండి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

ప్రజాశక్తి - మంగళగిరి, తాడికొండ

నిరుపేదలకు ఇళ్ల స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు అన్నారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని ఇందిరా నగర్ లోని సచివాలయంలో నిరుపేదల చేత దరఖాస్తులు పెట్టించి సచివాలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో రెండు సెంట్లు, రూరల్ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి 4 లక్షల రూపాయలు నిర్మాణానికి ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ నాయకులు జాలాది జాన్ బాబు, నందం బ్రహ్మేశ్వరావు పాల్గొన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో పొన్నెకల్లు గ్రామ సచివాలయం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి షేక్ జానికి అర్జీలను అందచేశారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - మంగళగిరి : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి వారి నమ్మకం, విశ్వాసం పొందాలని ఆంధ్రప్రదేశ్ హ్యాండి క్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనే జింగ్ డైరెక్టర్ విశ్వం అన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలోని ఆర్ అండ్ బీ బంగ్లా ఎదురు బాపూజీ మాన్సన్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'బ్యాంకు అఫ్ మహా రాష్ట్ర' 47 వ శాఖను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరి నగర పరిధిలో చేనేత వృత్తిదారులు, రైతులు ఎక్కువగా ఉన్నారని, వారి అభివృద్ధికి రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావాలని కోరారు. విజయవాడ జోనల్ మేనేజర్ వైద్యనాథ్ మాట్లా డుతూ ఖాతాదారులకు విశిష్టమైన సేవలందించేందుకు ప్రాంగణం నూతనంగా ఆధునీకరణ చేశామన్నారు. ఆధునీకరించిన ప్రాంగణం ద్వారా ఖాతా దారులు త్వరితగతిన బ్యాంకింగ్ సేవలు పొందవచ్చన్నారు. డిజిటల్ మాధ్యామాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగిం చుకోవాలని కోరారు. డిజిటల్ మాధ్యమాలు వినియోగించే సమయాల్లో ఖాతా దారులు తగు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు .మంగళగిరి బ్రాంచ్ మేనేజర్ బాలస్వామి నాయక్ మాట్లాడుతూ తమ బ్యాంక్‌లో తక్కువ వడ్డీతో విద్యా, వ్యాపార, బంగారం, గృహ, వాహన, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు చిన్న, మధ్య తరహా పరిశ్రమలను స్థాపించుకొని ఉపాధి అవకాశాలు పెంచుకు నేందుకు రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఆనంద్ బాబు, గుంటూరు, విజయవాడ, మంగళగిరి బ్రాంచ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ క్యాంపు

ప్రజాశక్తి - మేడికొండూరు

ప్రభుత్వం విద్యార్థులకు నూతనంగా ప్రవేశపెట్టిన అపార్ కార్డులు ఏర్పాటులో భాగంగా విద్యార్థులకు ప్రత్యేకమైన ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు మేడికొండూరు ఎంపీడీవో టీ చందన సోమవారం తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లల వద్ద నుండి ఆరు సంవత్సరాల వరకు పిల్లలకు, అంగన్వాడి స్కూలు, ప్రైమరీ స్కూలు, హై స్కూలు, కాలేజీలలో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా ఆధార్ తీసే విధంగా ఏర్పాటు చేశామన్నారు. సమగ్ర సమాచారంతో విద్యార్థులు ఆధార్‌లో తమ సమాచారాన్ని నమోదు చేసుకోవాలన్నారు. బయోమెట్రిక్ అప్డేట్, ఆధార్ కార్డులు, అదేవిధంగా గతంలో ఉన్న విద్యార్థులకు ఏదైనా ఆధార్ కార్డులో తప్పులు ఉన్నట్లయితే వాటిని కూడా సరిచేసుకోవాలని తెలిపారు. 19,20 తేదీలలో పేరేచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్లో, 21, 22 తేదీలలో మేడికొండూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాశక్తి దుగ్గిరాల : విద్యార్థులకు ప్రభుత్వం జారీ చేస్తున్న గుర్తింపు కార్డులు అపార్ కార్డులలో ఎటువంటి తప్పులు లేకుండా ఉండటానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టినది. విద్యార్థి పేరుతో పాటు తండ్రి లేదా సంరక్షకుని పేరు కూడా అపార్ కార్డులో పొందుపరుస్తారు. ప్రస్తుతం తుమ్మపూడి శృంగారపురం గ్రామాలలోని సచివాలయాలలో ఆధార్ కార్డులు అప్డేట్ చేసి తప్పులు సరిదిద్దుతున్నారు. 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు దుగ్గిరాల రేవేంద్రపాడు హై స్కూల్ లలో మొబైల్ ఆధార్ క్యాంపులను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు తెలిపారు.

పేదలకు అందుబాటులో వైద్యసేవలు

ఎపిఎంఎస్ఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి మంగళగిరి

పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు వస్తానని ఏపీ ఎంఎస్ ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మంగళగిరి ఆటోనగర్‌లోని కార్యాలయంలో ఛైర్మన్‌గా చిల్లపల్లి శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరించి అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పేదలు వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని, ఇకనుండి పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసు కొస్తానని అన్నారు. అన్ని మౌలిక వసతులు కల్పిస్తానని తెలిపారు. ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళగిరి పట్టణంలో భారీ ర్యాలీ జనసేన ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, జనసేన పార్టీ నాయకులు షేక్ సుభాని, మునగపాటి వెంకట మారుతి రావు, సిహెచ్ అవినాష్, వాస శ్రీనివాసరావు, ఎన్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో పివిఆర్ గ్రూప్స్ మెగా ఐకాన్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎనిమిది ఎకరాల విశాలమైన విస్తీర్ణంలో, వినియోగ దారులకు అన్ని విధాల సకల సౌకర్యాలను అందిస్తూ, నిర్మాణం చేపడుతున్న పివిఆర్ గ్రూప్స్ వారి మెగా ఐకాన్ వెంచర్స్ భూమి పూజ కార్యక్రమం సోమవారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో ఘనంగా జరిగింది. ముందుగా గ్రామంలోని మహాలక్ష్మి అమ్మవారు, శ్రీ కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవాలయంలో పివిఆర్ గ్రూప్స్ అధినేతలలో ఒకరైన పవన్ కుమార్, స్వాతి దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం భూమి పూజను జరిపించారు. అనంతరం విలేకరుల సమావేశంలో పివిఆర్ గ్రూప్స్ అధినేతలు పవన్ కుమార్, వంశి, రాంబాబు సంయుక్తంగా మాట్లాడుతూ ఇప్పుడున్న అత్యాధునిక టెక్నాలజీతో, వినియోగదారులు కోరి, మెచ్చే విధంగా ఫ్లాట్స్ నిర్మాణం జరుగుతున్నామని, నాణ్యత ప్రమాణాల విషయంలో ఎక్కడ రాజీ లేకుండా నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ నాయకులు కాజా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా, వినియోగదారుల అభిరుచిని దృష్టిలో పెట్టుకొని, కుంచనపల్లి గ్రామంలో ఇలాంటి నిర్మాణాలు చేపట్టడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. మెగా ఐకాన్ వెంచర్‌కు 23 మంది రైతులు భూములు ఇచ్చారని అన్నారు. తాడేపల్లి మండలంలోనే ఇలాంటి మెగా నిర్మాణాలు చేపట్టడం ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, పలువురు బిల్డర్స్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, పివిఆర్ గ్రూప్స్ వారికి అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న వాసిరెడ్డి విక్రాంత్

ఘనంగా ముగిసిన వివిఐటి బాలోత్సవ్

ప్రజాశక్తి-గుంటూరు

నంబూరులోని వివిఐటి ఇంజినీరింగ్ కాలేజిలో మూడు రోజులపాటు నిర్వహించిన ప్రపంచ తెలుగు బాలల పండుగ వివిఐటి బాలోత్సవ్-2024 వేడుకలు ముగిశాయి. ఈ వేడుకలకు దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 25000 మంది ప్రేక్షకులు ఈ వేడుకకు హాజరయ్యారని వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. 20అంశాలు 61 విభాగాలుగా జరిగిన ఈపోటీలకు ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలతోపాటుగా రెండు ప్రత్యేక బహుమతులను పోటీదారులకు అందించారు. చివరి రోజు విచిత్ర వేషధారణ, శాస్త్రీయ, జానపద బంద నత్యాల నడుమ వివిఐటి ప్రాంగణం కోలాహలం నెలకొన్నది. జానపద నత్యాలు ప్రేక్షకులను ఉర్రూతలు ఊగించాయి. 52 బందాలు 3 వేదికల వద్ద జాతర వాతావరణాన్ని సష్టించాయి. 36 శాస్త్రీయ నత్య బందాలు 2 వేదికలపై ఉత్సాహంగా సాగాయి. విచిత్ర వేషధారణ పోటీలలో పాల్గొన్న చిన్నారులు విశేషంగా ఆకర్షించారు. మట్టితో బొమ్మలు, కాగితపు చేతి బొమ్మలు అంశాలలో చిన్నారులు ఆసక్తిగా పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాగార్జున సిమెంట్స్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వాసిరెడ్డి విక్రాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విక్రాంత్ గుంటూరు ఘనత తెలుపుతూ ఆయన పాడిన పద్యం ఆకట్టుకుంది. భాష సాహిత్యంపై పట్టు ఉంటే జీవితంలో విజయం సులువు అని తెలిపారు.కళలు ఆనందంతోపాటు, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి టెక్నాలజీకి కూడా సజనాత్మకత అవసరమని అన్నారు. సృజ నాత్మక, నాయకత్వం లాంటివి కళలలో వుంటాయన్నారు.

వికలాంగుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

గ్రీవెన్స్‌లో ప్రజల అర్జీలను తేలికగా భావించకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారుల్ని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జేసీ. ఎ.భార్గవ్‌తేజ, డిఆర్ఒ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు , గుంటూరు ఆర్డిఓ కే.శ్రీనివాసరావు ప్రజల నుండి 154 ఫిర్యాదులను స్వీకరించారు. పెండింగ్ పిటిషన్లపై శాఖల వారీగా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ సమీక్షించి తగు సూచనలు చేశారు. పిటిషన్లు సకాలంలో పరిష్కరించకపోతే సంబంధిత అధికారిపై క్రమశిక్షణ చర్యలు వుంటాయని తెలిపారు. తాడికొండ, తుళ్ళూరు, పెదనందిపాడు , కాకుమాను మండలాలలో పిటిషన్లు పెండింగ్‌లో వున్నట్లు తెలుపుతూ వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యలపై అర్జీలు ఇవ్వటానికి కలక్టరేట్‌కు వచ్చిన దివ్యాం గులను గుర్తించి జిల్లా కలెక్టర్ వారి వద్దకే వెళ్ళి పిటిషన్లను స్వీకరించి, వాటి పరిష్కారినికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి

వినతిపత్రం ఇస్తున్న బాబూప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఎపిఆర్‌పిఎ) జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బి.ప్రసాద్ కోరారు. సోమవారం గుంటూరు, కృష్ణ నగర్‌లో ఇపిఎఫ్ కార్యాలయంలో రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కనీస పెన్షన్ రూ 9 వేలు ఇవ్వాలని, కరువు భత్యం చెల్లించాలని, పెన్షన్ దారుడికి, స్పౌస్‌కు ఇఎస్ఐ అమలు చేయాలని, వైద్య సదుపాయం కల్పించాలని, చౌకధరల దుకాణం ద్వారా సరుకులు అందజేయాలని, హైయర్ పెన్సన్‌కు కటాఫ్ డేట్, ప్రో రేటా విధానాన్ని తొలగించాలని, ఇపిఎస్ ఫండ్స్‌ను ప్రైవేటు సంస్థలకు ఇవ్వటాన్ని ఆపాలని కోరారు.

మాట్లాడుతున్న డాక్టర్ సుందరాచారి

తాళాలు, ఇనుప ముక్కలు చేతిలో పెట్టడం వల్ల ప్రయోజనం లేదు

జిజిహెచ్‌లో మూర్ఛవ్యాధిపై అవగాహనలో ఎస్‌వి సుందరాచారి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో మూర్ఛవ్యాది దినం సందర్భంగా మూర్ఛ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిజిహెచ్ న్యూరాలజీ విభాగం హెచ్‌ఒడి డాక్టర్ యు.అరుణకుమారి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి మాట్లాడుతూ మూర్ఛ వచ్చినప్పుడు చుట్టూ మూగకుండా, రోగికి గాలి ఆడనివ్వాలని అన్నారు. రోగిని ప్రక్కకు తిప్పి ఉంచాలని, కాళ్లూ చేతులు బంధించకూడదని, సాధారణంగా ఒకటి రెండు నిముషాల్లో ఆగిపోతుందన్నారు. తాళాలు, ఇనుప ముక్కలు చేతిలో పెట్టడం వల్ల ఉపయోగంలేదన్నారు. ఫిట్స్ వచ్చినప్పుడు వీడియో తీస్తే ఏరకమైన ఫిట్స్ నిర్ధారించి తగిన మందులు ఇవ్వవచ్చన్నారు. 90 శాతం మందిలో ఫిట్స్‌కు కారణాలు తెలియవని, జన్యుపరమైన మార్పులు కావచ్చన్నారు. 10 శాతం మందిలో సారా, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, హైబిపి, రక్తంలో చక్కెర తగ్గిపోవటం లేదా ఎక్కువగా ఉండటం, తలకు దెబ్బ తగిలి మెదడులో మార్పులు రావటం, బ్రెయిన్ ట్యూమర్, బ్రెయిన్ ఇన్ఫెక్షన్ తదితర కారణాలు ఉంటాయన్నారు. మానసిక రుగ్మతల వల్ల కూడా ఫిట్స్ వస్తాయన్నారు. డాక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ ఆహార పదార్థాలు శుభ్రంగా కడిగి తినాలని, మాంసాహారం బాగా ఉడికించి తినాలని, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, బిపి షుగర్ నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. మూర్ఛ రోగులు స్విమ్మింగ్, హెవీ వెహికిల్స్ డ్రైవింగ్ వంటివి చేయకూడదన్నారు. రోగి వాడుతున్న మందులుగానీ, మందుల చీటీ రోగితో ఉండాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పొఫెసర్లు డాక్టర్ జి.బిందు నర్మద, డాక్టర్ భార్గవీదేవి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

10వ తేదీ నాటికి వీధి విక్రేతలకు జోన్లు

అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు : నగర కమిషనర్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో వీధివ్యాపారులకు డిసెంబర్ 10 నాటికి వెండింగ్ జోన్లు ఏర్పాటు చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. వీధి వ్యాపారుల సంక్షేమం కోసం చేపడుతున్న పనులపై అసత్య, నిరాధార ఆరోపణలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. నగర అభివృద్ధికి నాలుగు నెలలుగా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. నగరంలో ప్రధానంగా వీధి వ్యాపారులకు ప్రత్యేకంగా జోన్లు కేటాయించి వారిని క్రమబద్ధీకరణ చేయాలని, తద్వారా వారికి ప్రభుత్వం నుండి అందే సంక్షేమ కార్యక్రమాలు అందించడానికి కృషి చేస్తుంటే, ఇదే అదునుగా ఇప్పటి వరకు వారిని వివిధ రకాలుగా దోచుకున్న వారు వీధి వ్యాపారుల ముసుగులో వస్తున్నారన్నారు. వారి కష్టాన్ని దోచుకున్న కొందరు స్వార్థ పరులు జిఎంసి చేపట్టిన చర్యలపై ప్రజాప్రతినిధుల పేరుతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని, దోచుకున్న, ఆరోపణలు చేస్తున్న వివరాలు సేకరించామని, వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిజిహెచ్ అభివద్ధి కమిటి నిర్ణయం మేరకు హాస్పిటల్ చుట్టూ ఉన్న ఆక్రమణలను, ట్రాఫిక్ సమస్య రీత్యా గుజ్జనగుండ్ల చెరువు దగ్గర ఆక్రమణలు తొలగింపు చేపట్టామన్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వీధి వ్యాపారులు, అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, వారికి త్వరలోనే వెండింగ్ జోన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రధాన రోడ్లపై ఆవులు తిరగడం వలన ట్రాఫిక్‌కి తీవ్ర ఆటంకం, రోడ్ ప్రమాదాలు జరుగుతున్నాయని, అటువంటి ఆవులను జిఎంసి గోశాలకు తరలిస్తున్నా మన్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణంపై త్వరలో త్వరలో ప్రజాప్రతినిధులు, కేంద్ర మంత్రివర్యుల నేతత్వంలో అతి తక్కువ నష్టంతో మెరుగైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు రోడ్ల ఆక్రమణల తొలగింపు అత్యవసరమన్నారు. సోమవారం నుండి గుజ్జనగుండ్ల నుండి లాడ్జి సెంటర్ వరకు డ్రైన్, ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రారంభించామని, దశలవారీగా నగరంలోని అన్ని రోడ్లలో చేపడతామని తెలిపారు. నగరంలో ప్రస్తుతం త్రాగునీటి పైప్ లైన్లు చాలా ప్రాంతాల్లో పాతవి అవ్వడం వలన సరఫరాలో సమస్యలు వస్తున్నాయని, అమత్, ఏఐబి ద్వారా రాబోవు 50 ఏళ్ల ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. పాత పైప్‌లైన్లను కూడా మార్చి నూతన లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా మన్నారు. డిశంబర్ చివరి నాటికి గోరంట్ల కొండమీద రిజర్వాయర్ పూర్తి చేయటానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

వీధి వ్యాపారుల గుర్తింపు కార్డులకు

దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరులో వీధి వ్యాపారుల గుర్తింపు కార్డుల కోసం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం, బృందావన్ గార్డెన్స్‌లోని సర్కిల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో వారం రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. గుర్తింపు కార్డులు కల్గిన వారికి త్వరలో ఏర్పాటు చేయబోయే వెండింగ్ జోన్లలో కేటాయింపులు చేస్తామన్నారు. సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన దరఖాస్తు సెంటర్‌ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ గుర్తింపు కార్డులు అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి ప్రత్యేక పర్యవేక్షణ అధికారుల బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీధి వ్యాపారం చేసుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని, వీరి పేరుతో దళారులు చేసే దరఖాస్తులను తిరస్కరిస్తామన్నారు. దరఖాస్తుల స్వీకరణకు అవసరమైతే అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ కమిషనర్‌ని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, మెప్మా పిడి రామారావు, మెప్మా సిఎంఎంలు, సిఒలు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా రిలేదీక్షా శిబిరంలో మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

పల్నాడు జిల్లా సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న ఎస్.ఆంజనేయులు నాయక్

108 అంబులెన్స్‌లను ప్రభుత్వమే నిర్వహించాలి

పల్నాడులో సమ్మె సైరన్ - గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి 108 అంబులెన్స్ వ్యవస్థను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని, ఉద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా సోమవారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట 108 అంబులెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు నిర్వహించారు. దీక్షలను సిఐటియు అధ్యక్ష, ఉపాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, కె.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.శివశంకర్, ఎస్.కె.బాబు మాట్లాడుతూ ప్రభుత్వమే ఈ వ్యవస్థను నిర్వహించటం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించొచ్చన్నారు. ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, అధికారుల హామీ ప్రకారం శ్లాబ్‌లలో అందరికీ వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగాల నియమకాలలో వెయిటేజ్ ఇవ్వాలని, వైద్య ఆరోగ్యశాఖ ఈఎంటి పోస్టులలో 108 లో పనిచేస్తున్న ఈఎంటిలో నియమించాలని, గత టిడిపి ప్రభుత్వంలో అమలుపరిచిన జీవో నెంబర్ 49 అనుసరించి నెలకు రూ.4వేలు చెల్లింపులు తిరిగి పునరుద్ధరించాలని, సహజ, ప్రమాద మరణం పొందిన ఉద్యోగ కుటుంబానికి రూ.25లక్షలు అందించాలని, 108 వాహనాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని, వాహనాలు రిపేర్లు, ఇన్సూరెన్స్‌లు మెయింటినెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలను ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లామని పరిష్కరించని ఎడల ఈనెల 25వ తదీ నుండి సమ్మెలోకి వెళతామని స్పష్టం చేశారు. దీక్షలకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, మెడికల్ రిప్రజెంటివ్ యూనియన్ రాష్ట్ర నాయకులు సలీం, అవాజ్ నాయకులు చిష్టీ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు దీవెనరావు పాల్గొని సంఘీబావం తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.రామకష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్ హస్సన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. హస్సన్, కోశాధికారి కమల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం గాంధీ పార్క్ ధర్నా చౌక్ వద్ద ఏపి 108 అంబులెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 108 ఉద్యోగుల ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ అత్యవసర సేవల పరిధిలో ఉన్న 108 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమస్యలు పరిష్కరి ంచాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు, ప్రభుత్వ పెద్దలకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో సమ్మె చేపట్టారన్నారు. యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పరిమి పాపారావు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 30 అంబులెన్స్ లలో 150 మంది సిబ్బంది అవసరం ఉండగా 120 మంది మాత్రమే ఉన్నారని ఒక్కో వాహనంలో ఇద్దరేసి డ్రైవర్లు, ఈఎంటీలు విధులు నిర్వహిస్తున్నామని రాష్ట్రంలో ప్రభుత్వం మారిన సందర్భంలో 108 సర్వీసు ప్రొవెడర్లు కూడా మారుతున్నారన్నారు. నిర్వహణ నుంచి వైదొలుగుతున్న సదరు సంస్థలు 108 ఉద్యోగుల గ్రాట్యూటీ, ఆర్జిత సెలవులకు నగదు, వార్షిక ఇంక్రిమెంట్లు వంటివి చెల్లించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో 108 వాహన సేవలను ప్రభుత్వమే నిర్వహించి, 8 గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని, పోస్టులు భర్తీ చేసేటప్పుడు ప్రాధాన్యత మార్కులు ఇవ్వాలని కోరారు. 2017లో టీడీపీ ప్రభుత్వం జీఓ నెం 49 ద్వారా వేతనంతో సంబంధం లేకుండా 108 సిబ్బందికి సీఎఫ్ఎంఎస్ ఖాతా ద్వారా ప్రతి నెలా రూ 4 వేలు అదనంగా మంజూరు అయ్యాయని, వైసిపి ప్రభుత్వం రూ 4వేల అదనపు అలవెన్స్ నిలిపివేశారని వాటిని ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరారు. పట్టణ సిఐటియు అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ ఉద్యోగుల నిరసనకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కందెపోగు శరత్ కుమార్, కోశాధికారి వెంకట నారాయణ,రాష్ట్ర కమిటీ సభ్యులు సయ్యద్ బాషా, సభ్యులు దారా చిన్నబ్బాయి, ప్రభాకం పాల్గొన్నారు.